


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   శుక్రవారం 06 ఆగస్టు 2021   సంపుటి : 03   సంచిక :04   పేజీలు : 4   వెల : రూ 3-00


# జగనన్న పచ్చ తోరణం.... వన మహోత్సవం 2021

## రాష్ట్ర విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు

## ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని ప్రతిజ్ఞ చేయించిన సీఎం




మంగళగిరి: రాష్ట్రంలో చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ ఆవరణలో గురువారం 'జగనన్న పచ్చ తోరణం–వన మహోత్సవం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, చెట్లను పెంచడం చాలా అవసరమని, చెట్ల పెంపకంతో కాలుష్యం ఉండదని పేర్కొన్నారు. చెట్లు ఉన్న చోటే వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రాన్ని పచ్చతోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.చెట్ల పెంపకానికి సంబంధించి రెండు, మూడు చిన్న చిన్న విషయాలు జ్ఞాపకం పెట్టుకుంటే... అవి ఎంత అవసరమో మనకు నిరంతరం తెలుస్తుంది. ఒకటి.. మనం పీల్చే గాలి ఆక్సిజన్. ప్రపంచంలో ఏ జీవి అయినా ఆక్సిజన్‌ను పీల్చుకుని కార్బన్ డై ఆక్సైడ్ వదిలేస్తుంది. ఒక్క చెట్టు మాత్రమే పగటి పూట కార్బన్ డై ఆక్సైడ్ తీసుకుని ఆక్సిజన్‌ను వదులుతుంది. అంటే ఒక చెట్టు ఉంటే ప్యూర్‌గా ఉన్న ఆక్సిజన్ లెవెల్స్ మెరుగ్గా ఉంటాయన్నది ఎప్పటికీ జ్ఞాపకం పెట్టుకోవాల్సిన అంశం. రెండో అంశం.. చెట్లు ఉన్న చోట మాత్రమే మంచి వర్షాలు కూడా కురిసే పరిస్థితి ఉంటుంది.మనం పదో తరగతి చదువుల్లో, పరీక్షలు రాసేటప్పుడు తెలుసుకున్న విషయాలివి. ఆస్మోసిస్ అని, ట్రాన్సిపరేషన్, గటేషన్ అని రకరకాలు సిద్ధాంతాలు అన్నీ చదివాం. చెట్లు వలన వర్షం ఎలా ప్రభావితం అవుతుంది, ఎక్కువ వర్షాలు పడే అవకాశాలు ఎందుకుంటాయి అనే ఈ రెండు విషయాలును జ్ఞాపకం ఉంచుకోవాలి. చెట్లు వలన మనకు జరిగే మంచిని మనం జ్ఞాపకం పెట్టుకుంటే, చెట్లను పెంచాల్సిన అవసరం ఎప్పుడూ కనిపిస్తుంది.రాష్ట్రంలో చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలి. రాష్ట్రంలో ఈరోజు 23 శాతం మాత్రమే ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతం పెంచే దిశగా అందరం ప్రయత్నం చేయాలి. మనందరం కలిసి చెట్లను నాటి, వాటిని సంరక్షించేందుకు అందరం కలిసి ప్రతిజ్ఞ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ మనం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి అక్క, ప్రతి చెల్లెమ్మ, ప్రతి సోదరుడు, స్నేహితుడు, ప్రతి అవ్వా, తాత తమ మనసులో ఈ ప్రతిజ్ఞ చేయాలి. చెట్లకు తోడుగా అందరం కలిసికట్టుగా ఉండి అడుగులు వేస్తే.. .మన రాష్ట్రంలో చెట్లు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది జరగాలని కోరుకుంటున్నాను. ఈ రోజు దాదాపు 5 కోట్ల మొక్కలను నాటడానికి అటవీశాఖను పురమాయిస్తూ... ప్రతిజ్ఞతో ఈ పనికి పూనుకోవాలని అందరినీ కోరుతున్నాను. అందరినీ ప్రతిజ్ఞ చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని, పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి, ప్రకృతిలోని సమతుల్య స్థితి అవసరాన్ని గుర్తిస్తూ... ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ వనాలను నరకనని, నరకనివ్వనని, విరివిగా మొక్కలు నాటుతానని మన ఊరూరా, వాడవాడా, ఇంటా బయటా, అన్ని చోట్ల మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి ఆంధ్రప్రదేశ్‌ను పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతిజ్ఞ చేస్తున్నాను. మనసా, వాచా, కర్మణా అందరం దీనికి కట్టుబడి ఉండి ఈ చెట్లకు మానవజాతి తోడుగా ఉండాలని కోరుకుంటూ, మరొక్కసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను అని సీఎం వైఎస్.జగన్ తన ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.పర్యావరణ సమతుల్యాన్ని



సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాడు–నేడు పథకంలో భాగంగా స్కూళ్లు, ఆస్పత్రుల్లో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం, అడవుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు."ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితం కల్పించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగా మన రాష్ట్రంలో 23 శాతం ఉన్న అటవీ విస్తీరణం 33 శాతం పెంచడానికి ప్రయత్నిస్తున్నాం. మన రాష్ట్రం అటవీ విస్తరణలో దేశంలో రెండో స్ధానంలో ఉంది

# పార్లమెంట్‌ను ఎంత అడ్డుకున్నా..

# స్వార్థపరుల రాజకీయాలకు తలొగ్గేదిలేదు

### స్పష్టం చేసిన ప్రదాని మోడీ




న్యూఢిల్లీ ఆగష్టు 5 టోక్యోలో మనోళ్లు హాకీ బ్రాంజ్ మెడల్ గెలిచిన ఈ నేపథ్యంలో ఇవాళ ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఓ కామెంట్ చేశారు. హాకీలో మనోళ్లు గోల్స్ చేస్తుంటే అందరూ సెలబ్రేట్ చేసుకున్నారని, కానీ కొందరు మాత్రం సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రగతిని అడ్డుకునేందుకు పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు శతవిధాల ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. పార్లమెంట్‌ను అడ్డుకుంటున్న ప్రతిపక్షాల తీరును ప్రజలు సహించరు అని మోదీ అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా దేశం ముందుకు వెళ్తోందన్నారు. నెగటివ్ ప్రజలు దేశ పురోగతిని అడ్డుకోలేదన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్‌తో ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో మాట్లాడుతున్న సమయంలో మోదీ ఈ కామెంట్స్ చేశారు. పార్లమెంట్‌ను ఎంత అడ్డుకున్నా.. స్వార్థపరుల రాజకీయాలకు తలొగ్గేదిలేదన్నారు.

# పెగాసస్ విచారణ పై సీజేఐ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ ఆగష్టు 5 దేశవ్యాప్తంగా నిరసన సెగలు రేపుతున్న పెగాసస్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం ప్రారంభమైంది. పెగాసస్ స్పైవేర్ స్కాంపై దర్యాప్తు కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన 9 పిటిషన్లను గురువారం సుప్రీం విచారణ చేపట్టింది. పెగాసస్ విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. పెగాసస్ గురించి మీడియా నివేదిక నిజమైతే, ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవన్నారు. వీటిపై లోతైన విచారణ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. కానీ తమ వాదనలకు అనుకూలమైన మెటీరియల్‌ని అందించలేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎంతో

### తాము ప్రభావితమయ్యామని చెప్పుకుంటున్న వారు, ఇంతవరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు

పరిజ్ఞానం ఉన్న వ్యక్తులై వుండీ వివరాలు సేకరించడానికి అంతగా ప్రయత్నించలేదన్నారు. అలాగే దీనివల్ల తాము ప్రభావితమయ్యామని చెప్పుకుంటున్న వారు, ఇంతవరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. అంతేకాదు రెండేళ్ల తర్వాత ఈ విషయాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని కూడా సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.పలువురు రాజకీయ ప్రముఖులు, రాజ్యాంగ అధికారులు, జర్నలిస్టులు, జడ్జిలు, హక్కుల నేతలే టార్గెట్‌గా చేసిన ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేయకపోవడాన్ని పిటిషన్ల తరపు వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది కబిల్ సిబల్ ప్రశ్నించారు. స్పైవేర్‌ను కొనుగోలు చేసింది ఎవరు, హార్డ్‌వేర్ ఎక్కడ ఉంచారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఇది తమ వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవానికి భంగకరమని సిబల్ వాదించారు. ఈవ్యవహారంలో కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం నోటీసులివ్వాలన్నారు. కాగా ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, రాజ్యసభ ఎంపీ, న్యాయవాది పెగాసస్ అంశంపై విచారణకు సుప్రీంకోర్టు పిటిషన్లను దాఖలు చేశారు. సీనియర్ జర్నలిస్టులు ఎన్ రామ్, శశికుమార్, సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్, న్యాయవాది ఎంఎల్ శర్మ ఇందులో ఉన్నారు. దాదాపు 300 మందికిపైగా ప్రముఖులపై నిఘా పెట్టి గూఢచర్యానికి పాల్పడిన కుంభకోణంపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ జర్నలిస్టులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే ఈ వ్యవహారాంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేయాలని ఎడిటర్స్ గిల్డ్ మరో పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు పెగాసస్ వివాదం పార్లమెంట్ ఉభయ సభలను కుదిపేస్తోంది. దీనిపై చర్చ జరపాలని, ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

# ఏపీలో కొత్తగా 2,145 కేసులు..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కరోనా ఉధృతి కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో ఏపీలో 82,297 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 2,145 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 24 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,468 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 2,003 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,42,371 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ గురువారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 20,302 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 19,76,141 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,49,46,265 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# 41 ఏళ్ల తర్వాత విజయం.. సంతోషంగా ఉంది: సీఎం జగన్

అమరావతి: టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన భారత పురుషుల హాకీ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జర్మనీతో జరిగిన కాంస్య పతక పోరులో 5–4తేడాతో భారత్ గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ద్వారా 41 ఏళ్ల తర్వాత ఒలింపిక్ పతకం గెలిచి జాతిని గర్వపడేలా చేశారని మన్‌ప్రీత్ సేనను కొనియాడారు. భారతీయులందరితో కలిసి సంతోషకర సమయాన్ని తాను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సీఎం జగన్ పేర్కొన్నారు.కాగా గురువారం నాటి మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శనతో భారత పురుషుల హాకీ జట్టు జర్మనీని చిత్తు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో చివరి వరకు పోరాడి భారత్‌కు కాంస్య పతకాన్ని అందించింది. తద్వారా తాజా ఒలింపిక్స్‌లో భారత్ సాధించిన పతకాల సంఖ్య ఐదుకు చేరింది.మన్‌ప్రీత్ సింగ్(కెప్టెన్), శ్రీజేశ్ పీఆర్(గోల్ కీపర్), అమిత్ రోహిదాస్, రూపీందర్‌సింగ్ పాల్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, సురేందర్ కుమార్, హార్దిక్ సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్, సింగ్ మన్‌దీప్ సింగ్, దిల్‌ప్రీత్ సింగ్.

# పాత కరెన్సీ నోట్లకు, పాత కాయిన్స్‌ను ఆన్‌లైన్‌లో సేల్ బూటకం

### అనధికారికంగా చేసే మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దు ఆర్బీఐ హెచ్చరిక



హైదరాబాద్ ఆగష్టు 5 గత కొన్ని రోజుల నుంచి పాత కరెన్సీ నోట్లకు, పాత కాయిన్స్‌ను ఆన్‌లైన్ లో సేల్‌కు పెట్టి భారీ నగదును పొందవచ్చుననే వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్ కొనుగోళ్లు, అమ్మకాలుకు సంబంధించి ఆర్బీఐ ప్రజలను హెచ్చరించింది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) పాత కరెన్సీ నోట్లు, కాయిన్స్‌కు సంబంధించి రోజున హెచ్చరికలను జారీ చేసింది. పాత కరెన్సీ నోట్లను, నాణేలను కమిషన్‌తో క్రయవిక్రయాలను అనధికారికంగా చేసే మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని ఆర్బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. పాత కరెన్సీ నోట్లను, నాణేలను క్రయవిక్రయాలను జరిపే సమయంలో కొంతమంది వ్యక్తులు లేదా సంస్థలు ఆర్‌బీఐ పేరు, లోగోలను వాడుతూ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆర్‌బీఐ దృష్టికి వచ్చిందని అధికారులు వెల్లడించారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ఇతర మార్గాల ద్వారా పాత నోట్ల చలామణీ చేస్తూ ప్రజల నుంచి కమీషన్లు, వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. పాతనోట్లను , కాయిన్స్‌ను మార్చే సమయంలో ఏలాంటి ఛార్జీలు, కమిషన్లను ఆర్‌బీఐ స్వీకరించదని పేర్కొంది.ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ద్వైమాసిక పాలసీ సమీక్ష బుధవారం రోజున ప్రారంభమైంది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల సమావేశం మూడు రోజుల పాటు జరగనుంది. శుక్రవారం (ఆగస్టు 6) రోజున ఈ కమిటీ కీలక నిర్ణయాలను వెల్లడించనుంది.

# కృష్ణా బోర్డుకు తెలంగాణ ఈఎన్‌సీ లేఖ

హైదరాబాద్ : కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ( ఖ=వీదీ ) కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. సీడబ్ల్యూసీ సభ్యుడిపై ఏపీ అభ్యంతరం తెలుపడంపై ఈఎన్‌సీ నిరసన వ్యక్తం చేసింది. రాయలసీమ ప్రాజెక్టు పరిశీలన బృందంలో సీడబ్ల్యూసీ సభ్యుడు దేవేందర్ రావు ఉన్నారు. బృందంలో దేవేందర్ రావు ఉండటంపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. గతంలో సీడబ్ల్యూసీ సభ్యులపై తాము అభ్యంతరం చెప్పలేదని తెలంగాణ ఈఎన్‌సీ గుర్తు చేసింది. రాష్ట్ర ప్రాజెక్టుల పరిశీలన బృందంలో కే శ్రీనివాస్ ఉన్నారు. గతంలో కే శ్రీనివాస్‌పై తాము అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేసింది. సీడబ్ల్యూసీ అధికారికి ప్రాంతాలను ఆపాదించడం అనైతికం అని ఈఎన్‌సీ పేర్కొన్నది. ఎన్జీటీ ఆదేశాలను ఆలస్యం చేయడమే ఏపీ ఉద్దేశమని తెలంగాణ ఈఎన్‌సీ అభిప్రాయపడింది. ఎన్జీటీ ఆదేశాల మేరకు రాయలసీమ పనులను కేఆర్ఎంబీ పరిశీలించాలి. రాయలసీమ పనుల పరిశీలనపై ఈ నెల 9వ తేదీ లోపు నివేదిక ఇవ్వాలని తెలంగాణ ఈఎన్‌సీ కోరింది.ఈ నెల 9వ తేదీన నిర్వహించబోయే కృష్ణా, గోదావరి బోర్డు సమావేశానికి హాజరు కావడం లేదని తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ స్పష్టం చేశారు. కృష్ణా జలాల వివాదం కేసు సుప్రీంకోర్టు, ఎన్జీటీలో విచారణ ఉన్నందున భేటీకి రాలేమని తెలిపారు. బోర్డు సమావేశానికి మరో తేదీ ఖరారు చేయాలని ఈఎన్‌సీ కోరింది. వీలైనంత త్వరగా బోర్డును సమావేశపర్చాలని కోరింది తెలంగాణ ప్రభుత్వం.

# సంపాదకీయం

శుక్రవారం 06 ఆగస్టు 2021

## యూపీలో బిజెపి ఎత్తుగడ ఫలించేనా?

ప్రజల్లో ఉండే భావనలు ఆధారంగా చేసుకుంటూ గెలుపు సాధించడమనేది బీజేపీ మౌలిక సూత్రాల్లో ఒకటి. గతంలో సిద్ధాంతపరమైన పార్టీగా చెప్పుకునే కమలదళం అధికారంలోకి వచ్చాక క్రమేపీ దారి తప్పుతూ వస్తోంది. ఉత్తరప్రదేశ్ లో దీనికి సంబంధించిన ప్రయోగం పెద్ద ఎత్తున చర్చనీయమవుతోంది. జనాభా నియంత్రణకు చట్టం చేయడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతోంది. రాజకీయ పదవులకు, సంక్షేమ పథకాలకు ఇద్దరు పిల్లలను మించిన కుటుంబాలను దూరంగా ఉంచాలనేది ఈ కొత్త విధానంలోని లక్ష్యం. గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా యూపీలో బీజేపీ అధికారంలో ఉంది. మరో ఆరేడు నెలల్లో ఎన్నికలకు వెళ్లాల్సిన తరుణంలో హఠాత్తుగా జనాభా నియంత్రణ గుర్తుకు వచ్చింది. అందుకే రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద చూపులు సారిస్తున్నారు. ఎన్నికల నాటికి జనాభా నియంత్రణను ప్రధాన ప్రచారాస్త్రం చేసుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ యోచన చేస్తున్నారు. హిందూ , ముస్లిం వర్గాల వారీగా సమీకరణకు ఇది అత్యంత సులభమైన మార్గంగా ఉపయోగపడుతుందనేది రాజకీయ ఎత్తుగడ. అయితే రాష్ట్రంలో అభివద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడకుండా కేవలం ఇటువంటి ప్రయోగాల వల్ల ప్రజల మెజార్టీ దక్కుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్వాతంత్ర్యానంతరం దేశంలో జనాభా వృద్ధి రేటు విపరీతంగా పెరిగింది. రెండు వేల సంవత్సరం వరకూ ఆ వృద్ధి రేటు పెరుగుతూనే వచ్చింది. అయితే గడచిన రెండు దశాబ్దాలుగా తగ్గుముఖం పడుతోంది. తీవ్రమైన పేదరికం, అసమానతలు ఉన్న సమాజంలో జనాభాను నియంత్రించకపోతే ప్రమాదకరమని తొలిసారిగా ఎమర్జెన్సీ కాలంలో కఠిన చర్యలు తీసుకున్నారు. ఇందిరాగాంధీ కుమారుడైన సంజయ్ గాంధీ అప్పట్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రజలు ఇటువంటి నియంత్రణ చర్యలపట్ల తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎన్నికలలో కాంగ్రెసు ఘోరంగా ఓడిపోవడానికి ఇది కూడా ఒక కారణమనే చెప్పాలి. ప్రజలు స్వచ్ఛందంగా సన్నద్ధం కాకుండా వ్యక్తిగత అంశాల్లో ప్రభుత్వ అతి జోక్యం చెడు ఫలితాలకు దారి తీస్తుందనేందుకు ఇదొక ఉదాహరణ. నియంత్రణ పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ రాజకీయంగా పార్టీ చేదు ఫలితాలను చవి చూడాల్సి వచ్చింది. దేశంలో నాలుగున్నర దశాబ్దాల తర్వాత యోగి ఇటువంటి ప్రయోగం చేపడుతున్నారు. ఫలితం ఎలా ఉంటుందనే భావన కంటే ప్రజలలో కలిగించే అలజడే ప్రధానమైన ప్రచారాంశమవుతోంది.భారత దేశంలో ఇటీవల వెలువడిన అనేక పరిశోధనలు దంపతుల సంతానోత్పత్తి సామర్థ్యం పడిపోతోందని వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే నగరాల్లో పిల్లలను కనే సగటు వయసు నలభై సంవత్సరాలకు చేరిపోయింది. ఇది మరింతగా కుచించుకుపోయే ప్రమాదం ఉందని అంచనాలు వేస్తున్నారు. రకరకాల కారణాలతో పట్టణాల్లో వివాహ వయసును స్త్రీపురుషులు పెంచుకుంటున్నారు. గ్రామాల్లో మాత్రమే నిర్దిష్ట వయసు దాటకుండా వివాహాలు చేసుకుంటున్నారు. అందువల్లనే జనాభా పెరుగుదలలో కొంతమేరకు బ్యాలెన్స్? ఉంటోంది. ఈ స్థితిలో జనాభా నియంత్రణకు ప్రత్యేక చట్టాలు చేయాల్సిన అవసరం ఉండదు. ఇద్దరికి మించి పిల్లలను కనేందుకు దంపతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఒక్కరితోనే సరిపెట్టుకునేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఇటువంటి చట్టాల వల్ల సత్ఫలితాల కంటే చెడు పరిణామాలే ఎక్కువ ఉంటాయని సామాజిక శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇటువంటి బలవంతపు నియంత్రణకు ప్రయత్నించి చైనాకు ఇప్పుడు కనువిప్పు కలిగింది. భవిష్యత్తులో తమ జనాభా కుదించుకుపోతోందని చైనా భయపడుతోంది. ఎక్కువ మంది పిల్లలను కనమంటూ పౌరులను అభ్యర్థిస్తోంది. మనదేశంలో కూడా రానున్న 20 సంవత్సరాల కాలంలో జనాభా వృద్ధి రేటు దారుణంగా పడిపోవచ్చని అంచనా. అటువంటి స్థితిలో ఎన్నికల తరుణంలో కుటుంబ నియంత్రణ చట్టం అనేది సామాజిక వర్గాల వారీ ఓటరు విభజనకు ఉద్దేశించిందనే భావన పెరుగుతోంది. హైదరాబాద్ కేంద్రంగా రాజకీయాలు చేసే ఎం.ఐ.ఎం అధినేత ఓవైసీకి బీజేపీ చక్కని బాటలు వేస్తోంది. దేశవ్యాప్తంగా పార్టీని విస్తరించాలనేది ఓవైసీ ఆలోచన. బీహార్ లో మినహా ఇంతవరకూ ఎక్కడా పట్టు దొరకలేదు. రానున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలలో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. కానీ సమాజ్ వాదీ పార్టీ ముస్లిం ఓట్లను టార్గెట్ చేసుకుంటూ ఇప్పటికే స్థిరపడింది. అయినా కుటుంబ నియంత్రణ చట్టాలవంటి వాటి పట్ల గట్టిగా పోరాటం చేయగల స్థితిలో లేదు. హిందూ ఓట్లు దూరమవుతాయనే భయం ఆ పార్టీని వెన్నాడుతోంది. ఈ దశలో దీనిపై గట్టిగా స్పందించడం ద్వారా మైనారిటీ వర్గాలను ఆకట్టుకోవచ్చని ఓవైసీ చూస్తున్నారు. ముస్లిం ఓట్లు సమాజ్ వాదీకి వెళ్లకుండా కొంతమేరకైనా ఎం.ఐ.ఎం ఒడిసి పట్టగలిగితే ఆమేరకు బీజేపీకి లాభం చేకూరుతుంది. ఎం.ఐ.ఎం. యూపీలో కొంత స్థిరపడితే కమలం పార్టీ దానిని బూచిగా చూపుతూ శాశ్వతంగా రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు వీలుంటుంది. అందుకే భవిష్యత్ అవసరాలు, వాస్తవికత వంటివాటిని పక్కన పెట్టి తక్షణ రాజకీయం కోసం బీజేపీ తెగిస్తున్నట్లు కనిపిస్తోంది. యూపీలో నిన్నామొన్నటివరకూ ఎన్నికల అంశంగా ఉన్న రామమందిర నిర్మాణ సమస్య తీరిపోవడంతో కొత్త అవసరాలు పుట్టుకొచ్చాయి. అందులో భాగమే ఇటువంటి ఆపద్ధర్మ చట్టాలు అని చెప్పక తప్పదు.

# పోలవరం ముందుకు...వెనక్కు

ఏలూరు, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్ట్. దీన్ని టచ్ చేస్తే ఏమి జరుగుతుందో తెలిసే ఏ పాలకులు కబుర్లే తప్ప కార్యాచరణలోకి దిగేవారు కాదు. లక్షమందికి పైగా నిర్వాసితులు కావడం సుమారు 300 లలోపు గ్రామాలు నీట మునిగిపోవడం, వేల హెక్టార్లలో అడవి కనుమరుగు కావడం ఇలా అనేక నష్టాలు, కష్టాలు ఈ బృహుత్తర ప్రాజెక్ట్ ను పట్టాలు ఎక్కించకపోవడానికి ప్రధాన కారణం. దీనికి తోడు వేలకోట్ల రూపాయల నిధుల సమీకరణ అంత ఈజీ కాదు. పోనీ ఇవన్నీ పూర్తి అయితే పర్యావరణ అనుమతులతో పాటు అనేకరకాల పర్మిషన్స్ అంత సులువు కాదు. ఇన్ని సమస్యలు ఉన్నా దివంగత రాజశేఖర రెడ్డి ధైర్యమే ఆయుధంగా పోలవరానికి ముందడుగు వేసి చరిత్రలో నిలిచారు 2005 లో. ప్రాజెక్ట్ కి అవసరమైన అనుమతులు ఏమి లేకపోయినా ముందుగా కాల్వలు తవ్వించే పని మొదలు పెట్టి కేంద్రం లో యుపిఎ అధికారంలో ఉండటంతో ఒక్కో అనుమతి సాధిస్తూ సాగిపోయారు.వేలమందిని నిరాశ్రయులను చేసే పోలవరం ప్రాజెక్ట్ కి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా పునరావాస ప్యాకేజీ ని రూపొందించారు వైఎస్ఆర్. పటిష్టమైన ఇంటి నిర్మాణం భూమిని కోల్పోయే వారికి భూమి, నష్టపరిహారం ఇలా అన్ని రకాల వారిని ఆదుకునే ప్యాకేజ్ ప్రకటించి సాక్షాత్తు నాడు మేధాపాట్కర్ వంటి ఉద్యమ కారిణి ప్రశంసలు అందుకున్నారు డాక్టర్ వైఎస్ఆర్. ఇలాంటి ప్యాకేజ్ ప్రభుత్వాలు నిర్వాసితులకు ఇస్తే తనలాంటి వారు పోరాటాలు చేయాలిసిన అవసరమే లేదని నాడు మేధాపాట్కర్ వ్యాఖ్యానించారంటే వైఎస్ విజన్ పేదలపట్ల ఎలా ఉండదన్నది చెప్పనవసరం లేదు. వైఎస్ ఉన్నంతకాలం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల్లో ఎలాంటి ఆందోళన లేకుండా పోయింది. మాటిస్తే ఆయన తప్పే రకం కాకపోవడంతో వారు ప్రశాంతంగానే ఉన్నారు.పోలవరం ప్రాజెక్ట్ మొదలు పెట్టి దశాబ్దంన్నర కు పైగానే గడుస్తుంది. ప్రాజెక్ట్ కు అనుమతులు, నిధులు ఇతర సమస్యలు ఎలా ఉన్నా నిర్వాసితుల కు సంబంధించి కాలనీల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన అంశంలో వైఎస్ మరణం తరువాత ఏ ముఖ్యమంత్రి సీరియస్ గా తీసుకోలేదు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఉన్న రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, విభజన జరిగాక చంద్రబాబు నాయుడు పనిచేశారు. వీరంతా రాజకీయాలకే సమయాన్ని వెచ్చించారు తప్ప పోలవరం ప్రాజెక్ట్ ఏదో ఒక రోజు పూర్తి అవుతుందని దీనికోసం తమ జీవితాలను ఫణంగా పెట్టిన గిరిజనులు, ఇతర రైతాంగం కోసం చిన్న ఆలోచన కూడా చేయలేదు.విభజన కు ముందు పోలవరం ప్రాజెక్ట్ కు యుపిఎ ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించింది . దాని చట్టంలో చేర్చడంతో ఇక అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎపి వాసులు సంబరపడ్డారు. ఇది కూడా ఆవిరైపోయింది ఆ తరువాత. దాదాపు మూడేళ్లపాటు చంద్రబాబు సర్కార్ పోలవరం పనులు ప్రారంభమే చేయలేదు. నిర్మాణం తాము చేపట్టేందుకు ఎన్డీయే ప్రభుత్వంపై లాబీయింగ్ చేయడానికే సమయాన్ని వెచ్చించింది. కాలువలకు భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం అంశంలో టిడిపి పై అనేక ఆరోపణలు చుట్టుముట్టాయి. పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పనులు పూర్తి చేశామని పదేపదే చెప్పుకునే తెలుగుదేశం పార్టీ కూడా అంతశాతం నిర్వాసితుల సమస్యకు పరిష్కారం చూపి ఉంటె ఈపాటికి సముద్రంలో వృధాగా పోతున్న నీరును నిలిపేందుకు అవకాశం ఉండేది.కానీ ఇప్పుడు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి దాదాపుగా అయినా నీరు నిలపడానికి ఛాన్స్ లేకుండా పోయింది. నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకుండా నీటిని నిల్వ చేయడానికి ఏ చట్టం అంగీకరించే పరిస్థితి లేదు. దాంతో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శనిలా పోలవరం ప్రాజెక్ట్ మారే అవకాశం ఉంది. మరోపక్క వరదలు సీజన్ కావడంతో గిరిజనం బతుకు గోదావరి గా మారింది. వారు తట్టాబుట్టా పట్టుకుని పిల్లా జెల్లలతో లబోదిబోమని ఘోషిస్తూ కొండలు గుట్టలు ఎక్కాల్సి వస్తుంది. ఈ పాపం ఎవరిదీ ? అంటే గత పాలకులు ఒకరిపై ఒకరు చేతులు చూపుకునే పరిస్థితే ఉంది. అయితే దీనిలో తిలాపాపం తలాపిడికెడు అనే చెప్పాలి. ఇప్పటికైనా ఎపి సిఎం వైఎస్ జగన్ పోలవరం నిర్వాసితుల కు అండగా నిలిచేందుకు ముందుకు రావడంతో ఇది ఆచరణలో అమలైతే వారికి ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఆశించాలి.

# కళకు కలిసిరాని కాలం

శ్రీకాకుళం, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)టీడీపీలో ఇప్పటకి చాలా మంది జూనియర్లకు చంద్రబాబు దగ్గర మనసు విప్పి ఉన్నది ఉన్నట్టు చెప్పుకునే స్వేచ్ఛ అయితే లేదన్నది వాస్తవం. పార్టీ పెట్టినప్పటి నుంచి ఉన్న కొందరు సీనియర్లు చంద్రబాబుకు చెక్క భజన చేస్తూ ఓ కోటరీగా ఏర్పడ్డారు. పార్టీ అధికారంలోకి రావడానికి ముందు జరిగిన ఎన్నికలతో పాటు గత ఎన్నికల్లోనూ వీరు టిక్కెట్ల ఎంపిక నుంచి అనేక వ్యవహారాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. చంద్రబాబు సైతం వీరు చెప్పిన మాటలను గుడ్డిగా నమ్మేసి బొక్క బోర్లా పడ్డారు. ఈ లిస్టులో గోరంట్ల బుచ్చయ్య చౌదరి లాంటి వారే చాలా నయం? ఉన్నది ఉన్నట్టుగా చెప్పడంతో పాటు వాళ్లకు నచ్చని విషయాలు కుండబద్దలు కొట్టేస్తుంటారు. అయితే యనమల రామకృష్ణుడుతో మొదలు పెట్టి కళా వెంకటరావు లాంటి సీనియర్లు మాత్రం బాబుకు భజన మోగించడంలో ఆరితేరిపోయారు. చంద్రబాబు మాత్రం అప్పుడు వీళ్లకు ప్రయార్టీ ఇవ్వకుండా ఎందుకు ఉంటారు ? పార్టీకి వీరు ఎంత మైనస్ అవుతున్నా వీరినే ఎంకరేజ్ చేస్తూ వస్తుంటారు. ఇప్పుడు కళా వెంకటరావు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గంలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీని సర్వనాశనం చేస్తున్నారన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి.మొన్న ఎన్నికల్లో ఆయన ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా ఉండి కూడా తాను గెలవలేదు సరికదా.. మరో రెండు నియోజకవర్గాల్లో టీడీపీ ఓటమికి కారణం కావడంతో పాటు విజయనగరం ఎంపీగా అశోక్ గజపతిరాజు ఓడిపోవడానికి కూడా కారణమయ్యారన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. ఆయన ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా ఉన్నా రాజంలోనే నివాసం ఉంటూ అక్కడ పార్టీ కార్యక్రమాల్లో వేలు పెట్టేస్తుండడంతో రాజంలో పార్టీని ముందుకు నడిపించాలంటేనే మాజీ మంత్రి కొండ్రు మురళీ భయపడే పరిస్థితి వచ్చింది. ఆయనకు ఎచ్చెర్ల నియోజకవర్గం ఉన్నా అక్కడ పార్టీని నడిపించడం వదిలేసి రాజాంలోనూ తన పెత్తనమే ఉండాలని.. అంతా తాను చెప్పినట్టే చేయాలని తన వర్గాన్ని ఉసిగొలుపుతోన్న పరిస్థితి ఉందట.వాస్తవానికి కొండ్రు మురళీ వరుసగా రెండుసార్లు గెలవడంతో పాటు రాజాంలో గెలిచాకే మంత్రి అయ్యారు. మంచి సమర్థత ఉన్న వ్యక్తి. అయితే ఇప్పుడు కళా చర్యలతో గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో ఉండాలా ? బయటకు వెళ్లాలా ? అని కొట్టుమిట్టాడుతున్నారు. వైసీపీలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మంచి ఆఫర్ లేదనే ఆయన ఊగిసలాటలో ఉన్నారే తప్పా? అక్కడ నమ్మకమైన ఆఫర్ ఉంటే కొండ్రు ఈ పాటికే జెండా మార్చేసేవాడని టీడీపీ వర్గాలే చెపుతున్నాయి. సీనియర్ నేత ప్రతిభా భారతిని రాజకీయంగా అణగదొక్కింది కళానే అన్నది టీడీపీ నేతల బహిరంగ ఆరోపణ. కళా తీరు మారకపోతే ఎచ్చెర్లలో ఆయన ఎప్పటకి గెలిచే పరిస్థితి లేదు.. ఇటు రాజాంలో టీడీపీ నుంచి ఎవరు పోటీ చేసినా ఆయనే దగ్గరుండి మరీ ఓడిస్తాడన్నది పార్టీ డై హార్ట్ ఫ్యాన్స్ ఆరోపణ.ఇక విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి కళా వెంకట్రావు తమ్ముడు కుమారుడు నాగార్జున గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆయన స్థానికంగా నివాసం ఉండట్లేదు. ఎక్కడో వైజాగ్‌లో ఉంటూ ఓ విజిటింగ్ ప్రొఫెసర్ మాదిరిగా అప్పుడప్పుడు ఓ చుట్టంలా మాత్రమే వస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్కడ పార్టీ బలపడే పరిస్థితి లేదు. చీపురుపల్లిలో ఇప్పటికే రెండుసార్లు టిక్కెట్ త్యాగం చేసిన నేతలు ఉన్నా వారిని పక్కన పెట్టిన చంద్రబాబు కళా మాటలు వింటూ నాగార్జుననే అక్కడ ఇన్‌చార్జ్‌గా కంటిన్యూ చేస్తున్నారు. ఆ సీటు కూడా తన ఫ్యామిలీకే ఉండాలని పంతం వేస్తోన్న కళా మొత్తంగా తనను తాను నాశనం చేసుకోవడంతో పాటు అటు విజయనగరం, ఇటు శ్రీకాకుళం జిల్లాల్లో తన వంతుగా పార్టీ నాశనానికి కారణమవుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ నేతల నుంచే ఉన్నాయి. ఇక ఈ ప్రభావం అటు విజయనగరం పార్లమెంటు సీటుపై కూడా పడుతోంది. మరి చంద్రబాబు ఈ వాస్తవాలు ఎప్పటకి తెలుసుకుంటారో ? కళా లాంటి నేతలను ఎప్పుడు పక్కన పెడతారో ? చూడాలి

# కోవిడ్ సెంటర్లలో సీసీ కెమెరాలు

అనంతపురం, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో కోవిడ్ రోగులకు సత్వర వైద్య అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తగ్గకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర నిర్ణయం తీసుకుంది. బాధితులకు అందుతున్న సేవలను నేరుగా పర్యవేక్షించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ కోవిడ్ ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలను అమర్చనుంది. ఇప్పటికే 104 కాల్‌సెంటర్ ద్వారా కోవిడ్ బాధితులకు సత్వర సేవలను అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. సమాచారం ప్రకారం ఏపీలో తొలుత 108 ఆస్పత్రుల్లో.. ఆ తర్వాత మరో 35 ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వైద్య శాఖ ఉన్నతాధికారులు,కలెక్టర్లకు సీసీ కెమెరా లింకులు కల్పించనున్నారు. వీరు, ఎప్పటికప్పుడు కోవిడ్ బాధితులకు చికిత్సపై నేరుగా పర్యవేక్షణ చేస్తారని, చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.రెండు రోజుల్లో ముందుగా 108 ఆస్పత్రుల్లో 2 వేల కెమెరాలు ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం దాదాపు రూ.3 కోట్లు ఖర్చు పెడుతోంది. ఆ తర్వాత మరో 35 ఆస్పత్రుల్లో కూడా సీసీ కెమెరాలు అమరుస్తారు. బాధితుల బంధువులు సమాచార లోపంతో ఇబ్బందులు పడకుండా వీటి ద్వారా వారి యోగక్షేమాలు తెలుసుకుంటారు. తద్వారా ఎప్పటికప్పుడు చికిత్సపై వాకబు చేస్తారు.ఐసీయూ, నాన్ ఐసీయూ, జనరల్ వార్డులన్నింటిలో సీసీ కెమెరాలు. నేరుగా ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు పర్యవేక్షించడానికి వీలుగా వారికి సీసీ కెమెరా లింకులు. కోవిడ్ బాధితులకు సకాలంలో చికిత్స అందుతోందా మందులు ఇస్తున్నారా భోజనం పెడుతున్నారా ఆక్సిజన్, వెంటిలేటర్ పడకల సౌలభ్యం వంటివన్నీ పర్యవేక్షించే వీలు. ఎక్కడైనా రోగులు అసౌకర్యంగా ఉన్నట్టు, ఇబ్బంది పడుతున్నట్లు అనుమానమొస్తే తక్షణమే ఆ ఆస్పత్రి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తారు.డ్యూటీలో ఉన్న వైద్యులే చికిత్సకు బాధ్యులని, రోగుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించినా, నిర్లక్ష్యంగా ప్రవర్తించినా తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రతి ఆస్పత్రికి సంబంధించిన అధికారి మొబైల్ ఫోన్ నంబర్‌ను డిస్‌ప్లే బోర్డులో ఉంచనున్నారు. ఎవరైనా అధికారులు, వైద్యులు సకాలంలో స్పందించకపోతే 104కు కాల్ చేసి 2 నొక్కితే పూర్తి వివరాలు బాధితుడి సహాయకులు లేదా బంధువులకు అందిస్తారు.సీసీ కెమెరాలతో ఏ ఆస్పత్రిలో ఏం జరుగుతోందో నేరుగా తెలుసుకుని బాధితులకు సత్వర న్యాయం అందిస్తారు. గత కొద్దినెలలుగా ప్రభుత్వాసుపత్రుల్లో చెప్పుకునే దిక్కులేక, సకాలంలో వైద్యసహాయం అందక ప్రాణాలు హరీ మంటున్న నేపథ్యంలో ప్రభుత్వ చర్య కాస్తయనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై ప్రభావం చూపుతుందని ఆశస్తున్నారు.

# మళ్లీ టీడీపీ గూటికి వాసుపల్లి



విశాఖపట్టణం, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)రాజకీయమంటే ఇదేనేమో. ఆయన పక్కా తెలుగుదేశం మనిషి. పదిహేనేళ్ళుగా టీడీపీలో ఉంటూ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ గా కూడా పలుమార్లు పనిచేశారు. అటువంటి వాసుపల్లి గణేష్ జగన్ కి జై కొట్టడమే షాకింగ్ న్యూస్. ఎందుకంటే జగన్ సేవ్ విశాఖ పేరుతో 2017లో ఆందోళన చేస్తే జగన్ నడచిన విశాఖ రోడ్లు కలుషితం అయ్యాయని చెప్పి పసుపు నీళ్ళతో వీధులకు వీధులు కడిగిన కరడు కట్టిన టీడీపీ నేత వాసుపల్లి గణేష్ . ఆయన వైసీపీలో గత ఏడాది చేరారు. ఆయన టీడీపీకి వెన్నుపోటు పొడిచారు అంటూ చంద్రబాబు కూడా బాధపడ్డారు. మరి ఇంతలోనే వాసుపల్లి గణేష్ మనసు మారిందా అన్నదే చర్చగా ఉంది.వాసుపల్లి గణేష్ వైసీపీలో చేరడం వెనక ప్రేమ లేదని ఆ పార్టీ నాయకులు అంటారు. ఆయన తన పనులు నెరవేర్చుకునేందుకే అధికార పార్టీలోకి వచ్చారని కూడా దెప్పిపొడుస్తారు. ఇక జీవీఎంసీ ఎన్నికల్లో కూడా అసలైన వైసీపీ నేతలకు టికెట్లు ఇవ్వకుండా తనతో పాటు వచ్చిన టీడీపీ వారికే ఇచ్చారని విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా వాసుపల్లి గణేష్ సైడ్ నుంచి చూస్తే అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నా కూడా పనులు కావడంలేదు అన్న అసంతృప్తి ఆయనలో ఉందని అంటారు. అదే టైమ్ లో ఆయనకు పోటీగా వైసీపీ నేతలు కూడా సౌత్ లో గట్టిగా ఉన్నారు, వారికి హై కమాండ్ అండ ఉందని కూడా అనుమానిస్తున్నారు.ఇక వాసుపల్లి గణేష్ మద్దతుదారులుగా ఉన్న వారి ఆక్రమణల మీద జీవీఎంసీ గునపం దిగిపోయింది. దాంతో వాసుపల్లిలో ఒక్కసారిగా ఆగ్రహం ఉప్పొంగింది. తన వారిని కాపాడుకోలేని ఈ అధికార పార్టీలో ఉండడం ఎందుకు అన్న బాధ కూడా కలిగిందిట. అందుకే ఆయన బాహాటంగానే ఒక్క మాట అనేశారు. రెండేళ్ళ వైసీపీ సర్కార్ ఏలుబడిలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా లేదని ఆయన ఘాటు విమర్శలే చేశారు. అయితే తమ పార్టీలో ఉంటూ ప్రభుత్వం మీద వాసుపల్లి గణేష్ విమర్శలు చేయడమేంటి అని వైసీపీ నేతలు కూడా గట్టిగానే తగులుకుంటున్నారు.

## రఘురామ వాయిస్.. అలా మారిందే

న్యూఢిల్లీ, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)రఘురామ కృష్ణరాజు గెలిచింది వైసీపీ టికెట్ పై ఎంపిగా. అయితే ఇప్పుడు ఆయన వాయిస్ ఆఫ్ టీడీపీ గా పూర్తిగా మారిపోయినట్లే కనిపిస్తుంది. రఘురామ కృష్ణరాజు ? చంద్రబాబు ? లోకేష్ నడుమ నడిచిన వ్యవహారం సిబిసిఐడి బట్టబయలు చేశాక నరసాపురం ఎంపి రఘురామ కృష్ణరాజు టీడీపీ అధినేత చంద్రబాబు ఏమైతే స్టేట్మెంట్స్ ఇస్తున్నారో మక్కి కి మక్కి అవే వ్యాఖ్యలు చేస్తుండటం గమనార్హం.తాజాగా దేవినేని ఉమ అరెస్ట్ వ్యవహారంలో చంద్రబాబు చేసిన విమర్శలు, ఆరోపణలు రఘురామ కృష్ణరాజు చేసిన విమర్శలు, ఆరోపణలు ఒకేలా ఉండటం గమనిస్తే ఈ క్లారిటీ వచ్చేయకమానదు. దేవినేని ఉమకు ప్రాణహాని ఉందని, వెంటనే ఆయనకు రక్షణ కల్పించాలని రఘురామ కృష్ణరాజు డిమాండ్ చేశారు. అంతేకాకుండా అయితే వీటిని ప్రజలు పరిశీలిస్తారు అన్న విషయం మాత్రం ఇరువురు విస్మరించడం విశేషం.రఘురామ కృష్ణరాజు పై చర్యలు కనీసం పార్టీ పరంగా తీసుకోవడానికి ఇంకా మీనమేషాలు వైసీపీ లెక్కించడాన్ని సొంత నేతలు సైతం తప్పుపడుతున్నారు. దీనివల్ల పార్టీ క్యాడర్ కి తప్పుడు సంకేతాలు వెళతాయని వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. పదవుల్లో ఉండేవారు ముఖ్యంగా ఎంపీలు లు వంటి కీలక పదవుల్లో ఉండే వారు పార్టీ లో ఉంటూ విమర్శలు చేసినా అధిష్టానం ఏమీ చేయలేదన్న సందేశం కిందస్థాయికి చేరడం వల్ల అంతర్గత క్రమశిక్షణ గతి తప్పుతుందన్నది వైసిపి లో టాక్ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు సొంత ఎమ్మెల్యేలు, ఎంపీలు గోడదూకినా అధికారంలో లేనందువల్ల ఏమి చేయలేకపోయామని ఇప్పుడు పవర్ లో ఉన్నా ఏమి చేయలేకపోతున్నామన్న ఆవేదన క్యాడర్ లో నెలకొంది. ఇప్పటికి ఇప్పుడు దీనిపై ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరిన్ని వస్తాయన్నది ఫ్యాన్ పార్టీ లో అంతర్మధనం. మరి రఘురామ కృష్ణరాజు వ్యవహారానికి జగన్ ఎప్పటికి చెక్ పెడతారో వేచి చూడాలి

## అమాత్య... సాధ్యం కాదు...తమ్మినేని

శ్రీకాకుళం, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గవిస్తరణ అనేక మందిలో ఆశలు రేపుతుంది. కీలక పదవుల్లో ఉండేవారు సయితం జగన్ కేబినెట్ లో చేరాలని ఉత్సాహపడుతున్నారు. ఇందులో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఒకరుగా చెప్పుకోవాలి. కొద్దిరోజుల్లో జరగబోయే విస్తరణంలో తనకు మంత్రి పదవి రావాలని ఆశిస్తున్నారు. ఈ మేరకు తన మనసులో మాటను పార్టీ నాయకత్వం ఎదుట ఇటీవల తమ్మినేని సీతారాం బయటపెట్టినట్లు తెలుస్తోంది.సుదీర్ఘకాలం తర్వాత 2019 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం శాసనసభకు ఎన్నికయ్యారు. చాలా రోజుల తర్వాత ఎన్నిక కావడం, తాను సీనియర్ కావడంతో మంత్రి పదవి తొలి విడతలోనే వస్తుందని తమ్మినేని సీతారాం ఆశ పెట్టుకున్నారు. అయితే వైఎస్ జగన్ తన వద్దకు పిలిపించుకుని మరీ స్పీకర్ పదవి చేపట్టాలని కోరారు. స్పీకర్ పదవి తమ్మినేని సీతారాం కు అసలు ఇష్టం లేదు. అయినా జగన్ వత్తిడితో బలవంతంగా పదవిని చేపట్టారు.స్పీకర్ గా తమ్మినేని సీతారాం సక్సెస్ అయ్యారనే చెప్పాలి. అయితే ఆయనకు మంత్రి పదవి చేపట్టాలని కోరిక. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారాం పోటీ చేసే అవకాశం లేదు. ఆయన కుమారుడు నాగ్ ను రాజకీయ అరంగేట్రం చేయించే అవకాశముంది. ఇక రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని తమ్మినేని సీతారాం నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని వైసీపీ పెద్దల దృష్టికి తమ్మినేని సీతారాం తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.మరి కొద్ది రోజుల్లో జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని తమ్మినేని సీతారాం ఇప్పటికే జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే జగన్ మాత్రం అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. ఎన్నికల కేబినెట్ కావడంతో సీనియర్లను కాకుండా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ్మినేని సీతారాం స్పీకర్ పదవిలోనే కొనసాగుతారా? కేబినెట్ మంత్రి అవుతారా? అన్నది చూడాల్సి ఉంది.

## ఎట్రీ వీకెండ్ ... లాక్ డౌన్

తిరువనంతపురం, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)కేరళ లో కరోనా విజృంభిస్తోంది. దేశంలో అన్ని రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసుల కంటే ఒక కేరళలోనే అధికంగా కేసులు బయటపడుతున్నాయి. కేరళలో రోజుకు 20 వేలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. రోజువారీ కేసులు భారీ స్థాయిలో పెరుగుతుండటంతో ప్రభుత్వం కట్టడికి కఠినమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధం అవుతోంది. ఇకపై ప్రతి ఆదివారం రోజున రాష్ట్రంలో సంపూర్ణ లాక్‌డౌన్‌ను అమలుచేయాలని నిర్ణయం తీసుకున్నారు. మూడోవేవ్ ప్రమాదం పొంచి ఉండటంతో కేరళ నుంచి వచ్చే ప్రయాణికుల విషయంలో సరిహద్దు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఆర్టీపీసీఆర్ నెగెటివ్ రిపోర్ట్ ఉంటేనే రాష్ట్రంలోకి అడుగుపెట్టనిస్తామని తమిళనాడు, కర్ణాటక సర్కార్లు నిర్ణయాలు తీసుకున్నాయి. ఆ రాష్ట్రంలో వేగంగా వ్యాక్సినేషన్‌ను అమలు చేస్తున్నప్పటికీ, కేసులు కంట్రోల్ కావడంలేదు. పైగా దేశంలో రోజువారీ కేసుల్లో సగం కేసులు కేరళ రాష్ట్రంలోనే నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఇప్పటికే శనివారం,ఆదివారం రెండు రోజులు లాక్ డౌన్ విధించింది కేరళ ప్రభుత్వం. అయితే కొన్ని సడలింపులిచ్చింది. ప్రస్తుతం శనివారం లాక్ డౌన్ ఎత్తివేసి కేవలం ఆదివారం మాత్రం సంపూర్ణ లాక్ డౌన్ విధిస్తున్నట్లు ప్రకటించింది. కరోనా నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పదని హెచ్చరించింది.

# పులిచింతలకు భారీ వరద

<u>కొట్టుకుపోయిన గేటు</u>

విజయవాడఆగస్టు 5, (న్యూస్ పల్స్) ఎగువన కురుస్తున్న భారీ వర్షాల తో ఆంధ్రప్రదేశ్లోని పులిచింతల ప్రాజెక్టు భారీ వరద వస్తోంది. దాంతో ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. దాంతో ప్రాజెక్ట్ గేట్లు 2 అడుగుల మేర ఎత్తాలని అధికారులు భావించారు. ఆ క్రమంలో గేట్లు ఎత్తుతుండగా.. 16వ నెంబర్ గేట్ విరిగిపోయింది. దాంతో దాదాపు 3 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది.ఈ క్రమంలో మంత్రి అనిల్ కుమార్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కృష్ణ జిల్లా కలెక్టర్ నివాస్, ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. గేటు విరగడం తో దాని స్థానంలో ఎమర్జేన్సీ గేటు ఏర్పాటు చేసే ప్రయత్నంలో అధికారు లు తలమునకలవు తున్న రు. భారీగా ప్రవాహం ఉండటంతో ప్రాజెక్టు వద్దకు రాకపోకలను నిషేధించారు. అంతేకాకుండా ప్రాజెక్ట్ దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# పోయిన పోలీసుల గన్ దొరికింది.

అనపర్తి ఆగస్టు 5, (న్యూస్ పల్స్) తూర్పు గోదావరి జిల్లా అనపర్తి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ గన్ మిస్టరీ వీడింది. గత సంవత్సరం అనపర్తి పోలీస్ స్టేషన్ లో గన్ మిస్సయింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన నేపథ్యంలో అప్పటి ఎస్ ఐ, ఏ ఎస్ ఐ, తో సహా ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్ కు గురయ్యారు. అనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందం తో విచారణ జరిపించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసారు. నిందితుల్లో ఒక మైనర్ బాలుడు వున్నాడు. గన్ ను స్వాధీనపరచుకొని నిందితులను రిమాండ్ కు పంపారు.

# డ్వాక్రా మహిళల నిరసన

చిత్తూరు ఆగస్టు 5, (న్యూస్ పల్స్) కోటి రూపాయలు పైగా స్వాహా చేసిన సంఘమిత్ర లపై చర్యలు తీసుకోవాలని చిత్తూరు రూరల్ మండలం మహిళ సమాఖ్య భవన్ ఎదుట డ్వాక్రా మహిళలు ధర్నా నిర్వహించారు, కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తాము కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బులను , ఆసరా ,పావలా వడ్డీ ,పొదుపు , లోన్ డబ్బులను ఫోర్జరి సంతకలతో సంఘమిత్రలు అరుణ ,బిందులు కలసి 1కోటి 50 లక్ష రూపాయలు కాజేశారని తెలిపారు , వారు కాజేసిన డబ్బులను తిరిగి కట్టాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , తమ వ్యక్తి గత ఖాతా డబ్బుల ను బ్యాంకు అధికారులు జమ చేసుకుంటున్నారని వాపోయారు, తమకు న్యాయం చేయాలని కోరారు ..ఇందులో అవినీతి కి పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు .

# రూ.60 లక్షలు విలువైన గంజాయి స్వాధీనం

విశాఖపట్నంఆగస్టు 5, (న్యూస్ పల్స్) సీలేరు జన్కో తనిఖీ కేంద్రం వద్ద గురువారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ధారకొండ నుంచి వస్తున్న లారీ నుపోలీసులు అనుమానం వచ్చి నిలుపుదల చేశారు. లారీను తనిఖీచేయగా ప్యాకింగ్ చేసిన గంజాయి లభించింది. వీటిని తూకంగా వేయగా 400 కిలోలు ఉంది. ధారకొండలో గంజాయిని కొనుగోలు చేసి తెలంగాణా రాష్ట్రం తీసుకెళుతున్నట్లు నిందితులు వెల్లడించారు. లారీ లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.5600 నగదు, రెండు చరవాణీలను స్వాధీనం చేసుకున్నట్లు సీలేరు ఎస్ఐ రంజిత్ తెలిపారు.నిందితులు రాజస్థాన్ కు చెందినవారని, వీరి వద్ద నుంచి మరింత సమాచారం సేకరిస్తున్నామని ఎస్. ఐ తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో రూ. 60 నుంచి రూ. 70 లక్షలు ఉండవచ్చునని అంచనా వేశారు. గూడెం కొత్తవీధి సీఐ అశోక్కుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ రంజిత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేటు బడులకు ధీటుడా గవర్నమెంట్ పాఠశాలలు

విశాఖపట్నం ఆగస్టు 5, (న్యూస్ పల్స్) ఎడ్యుకేషన్ఇన్ఫ్రాస్ట్రక్చ ర్ వెల్ఫేయిర్ చైర్మన్ గా నియమిం చడం తనకు ఆనందంగా ఉందని మల్ల విజయ్ ప్రసాద్ అన్నారు. విశాఖలో మీట్ థ ప్రెస్ కార్యక్రమంలో మాట్లా డుతూ పేద విద్యార్థులు చదువుకో డానికి చాలా ఇబ్బంది పడుతున్నారని అందరి సలహాలతో ఎడ్యూకేషన్ కి సంబంధించిన ముందుకు వెళ్తామని, విద్యార్థుల కు అవసరం అయిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని నూతన విద్య విధానాల్లో మార్పు దిశగా అడుగులు వేస్తామని అన్నారు. నాడు, నేడు కార్యక్రమంలో భాగంగా మహిళ విద్యార్థులకు సరైన బాత్ రూమ్స్, నీటి సదుపాయాలు మీద శ్రద్ధ చూపిస్తున్నా మని,స్కూల్ హెడ్ మాస్టర్ ద్వారా క్లాస్ రూమ్స్ లో కూడా ఫ్యాన్స్, లైట్, వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. నిధులు ఎక్కడ తప్పుదారి పడకుండా చూస్తామని ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా గవర్న మెంట్ పాఠశాలలను తీర్చిదిద్దడానికీ మా వంతు కృషి చేస్తామని తెలిపారు.

## నెల్లూరు నగరంలో సాయంత్రం 6 నుంచి దుకాణాల మూసివేత

<u>స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వ్యాపారస్తులు</u>

<u>ఆరు పైన రహదారుల పైకి రావద్దు</u>

<u>ప్రకటించిన నెల్లూరు నగర కమిషనర్ దినేష్ కుమార్</u>

నెల్లూరు ఆగస్టు 5, (న్యూస్ పల్స్) కరోనా మహమ్మారి మూడో వేవ్ విజృంభిస్తున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల్లో ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు అందులో భాగంగా నెల్లూరు నగరంలో కూడా సాయంత్రం ఆరు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 వరకు దుకాణాలను మూసి వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు నెల్లూరు నగర కమిషనర్ దినేష్ కుమార్ ప్రకటించారు ఈ మేరకు ఆయన నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగరంలో దుకాణాలు మూసివేసేందుకు వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు

# అంబాజీపేటలో కర్ఫ్యూ పొడిగింపు

కాకినాడ తూర్పు గోదావరి జిల్లా అంబాజీపేట మండలం లో కరోనా విజృంభించింది. కర్ఫ్యూ విధించినా కేసులు తగ్గకపోవడంతో మరోసారి కర్ఫ్యూ విధించారు. మండలంలో నాలుగు గ్రామాలు కర్ఫ్యూ విధించారు. వారం రోజులు కర్ఫ్యూ విధించినా తగ్గని కరోనా తీవ్రత మరో వారం రోజులు కర్ఫ్యూ మండల తహశీల్దార్ జోసఫ్ పొడిగించారు. మండలంలో మాచవరం, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, పుల్లేటికుర్రు నాలుగు గ్రామాలలో కర్ఫ్యూ విధించారు ఉదయం 6.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వెసులుబాటు వుంటుంది.

# కాంగ్రెస్ తో జగన్ స్నేహ హస్తమా...?

విజయవాడ, ఆగస్టు 5, (న్యూస్ పల్స్) ప్రకృతిలో చర్యకు ?.ప్రతిచర్య ఉంటుంది. అలాగే ప్రతి సంఘటనకూ కూడా మరో చోట జవాబు ఉంటుంది. ప్రతీ దానికీ తెలియకుండానే వేరే బంధం కూడా ఉంటుంది. రాజకీయాల్లో అయితే వీటిని సులువుగా అర్ధం చేసుకోగలరు. జగన్ ఎక్కడ పుట్టారు అంటే కాంగ్రెస్ పొత్తిళ్ళలో అని చెప్పాలి. వైఎస్సార్ పక్కా కాంగ్రెస్ వాది. ఆయన కాంగ్రెస్ లోనే పుట్టారు. అక్కడ ఎదిగారు. ఆ కాంగ్రెస్ సేవలోనే తనువు అర్పించారు. జగన్ కి ఊహ తెలిసిన తరువాత ఆయన ఇంట్లో ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెసే. ఇక జగన్ తండ్రి తరఫున ప్రచారం చేసినా తాను తొలిసారి పోటీ చేసినా కూడా అదే కాంగ్రెస్ నుంచి.జగన్ చాన్నాళ్ళ క్రితం ఒక జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చినపుడు ఒక మాట అన్నారని చెబుతారు. అదేంటి అంటే తాను కాంగ్రెస్ ని క్షమించేశాను అని. గతం గతహా అంటూ ఆయన వేదాంతమూ వల్లించారు. ఇపుడు అవే మాటలు ప్రశాంత్ కిశోర్ వల్లె వేస్తున్నారుట. ఏ కాంగ్రెస్ వల్ల అయితే జగన్ ఈ రోజుకీ తిప్పలు పడుతున్నారో సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నారో ఆ కాంగ్రెస్ ని జగన్ క్షమించేశారు అన్నదే ఇక్కడ పాయింట్. ఇక కాంగ్రెస్ కి కెప్టెన్ బాధ్యతలు అప్పగించి టీమ్ ని రెడీ చేస్తున్న ప్రశాంత్ కిశోర్ కూడా కాంగ్రెస్ జగన్ విషయంలో పెద్ద మనసు చేసుకోవాలని అంటున్నారుట.జగన్ కాంగ్రెస్ ని ధిక్కరించారు అన్న ఏకైక కారణంతోనే ఆయన మీద సీబీఐ కేసులు పెట్టారు అన్నది అంతా నమ్మే విషయం. జగన్ అవినీతి చేశారా లేదా అన్నది పక్కన పెడితే ఆయన మీద పెద్ద ఎత్తున కేసులు ఫెయిల్ చేసి పదహారు నెలలు జైలు గోడల మధ్యన కూర్చోబెట్టడం అంటే అది కచ్చితంగా కాంగ్రెస్ కక్ష అనే అంటారు. దాని వల్లనే ఇద్దరికీ చెడింది అని కూడా చెప్పుకోవాలి. ఇపుడు అవే సీబీఐ కేసులు జగన్ తో దోస్తీని కలపడానికి ఆధారం అవుతున్నాయట. వింతగా ఉన్నా ఇదే నిజమని ఢిల్లీ వార్తల సారాంశం.రేపటి రోజున కేంద్రంలో బీజేపీ ఓడితే వచ్చేది కాంగ్రెసే. ఆ సంగతి అందరికీ తెలిసిందే. పెద్ద పార్టీగా జాతీయ పార్టీగా కాంగ్రెస్ నాయకత్వాన్నే అంతా అంగీకరిస్తారు. ప్రశాంత్ కిశోర్ వ్యూహం కూడా అదే. మరి కాంగ్రెస్ వస్తే జగన్ రాజకీయం ఎలా ఉంటుంది. అంటే ఇపుడైతే చెప్పలేరు కానీ రేపటి రోజున మాత్రం గట్టి బంధమే పడుతుంది అంటున్నారు. జగన్ తమకు మద్దతు ఇస్తే ప్రతిగా ఆయన మీద ఉన్న సీబీఐ కేసుల విషయంలో భారీ ఉపశమనం కలిగించడానికి కాంగ్రెస్ పెద్దలు సిద్ధపడతారు అన్నది కూడా ప్రచారంలో ఉంది. ఇప్పటిదాకా బీజేపీని నమ్ముకున్న జగన్ కి అటు వ్యక్తిగతంగానూ, ఇటు రాజకీయంగానూ దెబ్బల మీద దెబ్బలు పడుతున్నాయి. ఆఖరుకు సీన్ ఎంతదాకా వచ్చినంటే తన పార్టీకి చెందిన రెబెల్ ఎంపీ బెయిల్ రద్దు పిటిషన్ దాఖలు చేసి జగన్ కి నిద్రలేని రాత్రులు మిగిలిస్తున్నా బీజేపీ చోద్యం చూస్తోందని వైసీపీ నేతలు నిందించేటంతవరకూ. అందుకే ఇవాళ కాకపోయినా రేపు అయినా వైసీపీ రాజకీయం మారవచ్చు అంటున్నారు. నాడు ఏ పామునైతే జగన్ మీదకు వదిలారో అది కాటేసిన చోట విషాన్ని తీసే విరుగుడు కూడా తమ వద్దే ఉందని కాంగ్రెస్ చెబుతోంది. మరి రాజకీయంగా ఢక్కామెక్కీలు తిన్న జగన్ ఈసారి కరెక్ట్ రూట్లోనే వెళ్తారని చెబుతున్నారు.

# పీకే వ్యూహంతో జగన్ కుదేలు

విజయవాడ, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)దేశ రాజకీయాల్లో ఎన్నికల వ్యూహకర్తగా అరంగేట్రం చేసిన ప్రశాంత్ కిషోర్.. పీకే.. విషయంపై వైసీపీ సహా రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఎన్నికల్లో గెలుపు గుర్రం ఎక్కేందుకు గత 2019 ఎన్నికలకు మూడేళ్ల ముందు నుంచి జగన్ ప్రశాంత్ కిషోర్ చూపిన బాటలో నడిచారు. ఆయన చెప్పినట్టే వ్యవహరించారు. పాదయాత్ర కూడా పీకే వ్యూహమేనని అంటారు. అంతేకాదు.. ఈక్రమంలో ప్రశాంత్ కిషోర్ కనుసన్నల్లోనే ఎన్నికల మేనిఫెస్టోను కూడా విడుదల చేశారని పెద్ద ఎత్తున చర్చ కూడా సాగింది. ఇక, జగన్ ప్రకటించిన వలంటీర్ వ్యవస్థ, అమ్మ ఒడి, నేతన్న నేస్తం, వైస్సార్ వాహన మిత్ర, నాడు-నేడు ఇలా అనేక కార్యక్రమాలు ప్రశాంత్ కిషోర్ మదిలోంచే వచ్చాయని అంటారు.నిజానికి ఇలాంటి వ్యూహాలు ఎన్నికల సమయంలో అవసరమైనవే. వీటిని ఎవరూ కాదనరు. కానీ, ప్రశాంత్ కిషోర్ చూపించిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా నిధులతో ముడిపడినవే కావడం గమనార్హం. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధాలు బలోపేతం అవుతాయని అనుకున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ప్రజలకు మధ్య ఉండాల్సిన అవినాభావ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వ్యవస్థ కేవలం సీఎం జగన్ను హీరో చేసింది తప్పితే.. ఇతర నేతలను డమ్మీలను చేసిందనే వాదన ఉంది. పైగా.. న్యాయవ్యవస్థ స్ఫూర్తినీకి.. ఈ వ్యవస్థ నిలబడుతుందా? అనేది ప్రశ్న.ప్రశాంత్ కిషోర్ సూచించిన ఇతర సంక్షేమ పథకాలను తీసుకున్నా.. ఏటా లక్షల కోట్ల రూపాయలను ఈ పథకాల కింద ప్రజలకు పందేరం చేయాల్సి వస్తోంది. ఎన్నికల్లో విజయానికి ఇవి కారణమైతే.. అయి ఉండొచ్చు. కానీ, ఇంత పెద్ద ఎత్తున నిధులు కుమ్మరించడం వల్ల.. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెట్టినట్టయింది. నెల నెల 1వ తారీకునే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇక, పించన్ల పెంపు కూడా మరింత భారంగా మారింది. దీనిని పెంచాలా వద్దా (ఎన్నికలకు ముందు చెప్పిన మేరకు) అనే విషయంలో జగనే మీమాంసలో పడిపోయిన పరిస్థితి నెలకొంది. ఇక, ఇతర పథకాల అమలు కూడా రాష్ట్రానికి భారంగా మారింది. ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి రావడం.. ప్రతిపక్షాలు విమర్శిస్తుండడం. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి సహకరించే విషయంలో అడ్డుపుల్ల వేయడం.. వంటివి సహజంగానే సీఎం జగన్పై వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేక మీడియా... తీవ్రస్థాయిలో జగన్పై విమర్శలు చేస్తోంది. దీంతో ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహం బెడిసి కొడుతోందా? అనే చర్చ వైసీపీ వర్గాల్లో సాగుతోంది. అదే సమయంలో ఆదాయం పెంపునకు ప్రశాంత్ కిషోర్ ఎలాంటి సలహాలు ఇవ్వకపోవడంపైనా నేతలు చర్చించుకుంటున్నారు. "ప్రభుత్వం ఇప్పుడు క్లిష్ట పరిస్థితిలో ఉంది. మరిఈ సమయంలో ఆదాయం పెంపుపై కూడా ఆయన సలహాలు ఇస్తే బాగుండేది" అని ఒక సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించడం గమనార్హం.

# పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

<u>భావితరాల భవిష్యత్తుకు విరివిగా మొక్కలు</u>

<u>నాటి సంరక్షించాలి</u>

<u>- జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్</u>

కడప ఆగస్టు 5 పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని భావితరాల భవిష్యత్తు కోసం విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నూతన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 'జగనన్న పచ్చతోరణం' కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు వీలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది చేపట్టారని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతుగా తమ తమ ఇళ్ల ముందు మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు. కాలుష్య నివారణలో మొక్కలు ఎంతో సహకరిస్తాయని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు, మొక్కల సంరక్షణ కు ప్రజలు తమ వంతు తోడ్పాటు అందించాలని ఎస్.పి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఆపరేషన్స్) ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి బి.వెంకట శివారెడ్డి, ఫ్యాక్షన్ జోన్ డి.ఎస్.పి చెంచుబాబు, 'దిశ' ఇంచార్జ్ డి.ఎస్.పి రవి కుమార్, ఆర్.ఐ లు వి.శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జి, మహబూబ్ వలి, సోమశేఖర్ నాయక్, వీరేష్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఏ.ఆర్., స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన స్మార్ట్ కార్డులు



హైద్రాబాద్, ఆగస్టు 5, (న్యూస్ పల్స్)రవాణా శాఖలో స్మార్ట్కార్డుల కొరత మళ్లీ మొదటికొచ్చింది. ఏడాది కాలంగా కొరత సమస్య కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. అప్పటికప్పుడు ఏవో కొన్ని కార్డులను దిగుమతి చేసుకొని డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీ పత్రాలను ముద్రించి వాహనదారులకు అందజేస్తున్నారు. కానీ రెండు, మూడు నెలల్లోనే కొరత సమస్య తిరిగి తలెత్తుత్తోంది. స్మార్టు కార్డులను..వాటిలో వివరాలను ముద్రించేందుకు అవసరమయ్యే రిబ్బన్లను ఆర్టీఏకు విక్రయించే సంస్థలకుకోట్లాది రూపాయల బకాయిలు పెండింగ్లో ఉండడం వల్లనే తరచుగా ఈ సమస్య తలెత్తుతోంది. పౌరసేవల పేరిట వినియోగదారుల నుంచి ఏటా రూ.కోట్లల్లో వసూలు చేస్తున్నప్పటికీ స్మార్ట్కార్డుల తయారీకయ్యే ఖర్చులను సకాలంలో చెల్లించడంలో మాత్రం రవాణాశాఖ జాప్యం చేస్తోంది. దీంతో అన్ని రకాల ఫీజులు, స్పీడ్ పోస్టు చార్జీలు కూడా చెల్లించిన వినియోగదారులు తాము కోరుకొనే డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీ స్మార్ట్ కార్డులను మాత్రం పొందలేకపోతున్నారు. 2 నెలలుగా సుమారు లక్షకు పైగా స్మార్ట్కార్డులు పెండింగ్లో ఉన్నట్లు అంచనా. ఒకవైపు కోవిడ్ మహమ్మారి విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలోనూ వాహనదారులు ఎంతో బాధ్యతగా అన్ని రకాల ఫీజులు చెల్లించి వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. అలాగే డ్రైవింగ్ పరీక్షలకు హాజరవుతున్నారు. నిబంధనల మేరకు డ్రైవింగ్ లైసెన్సులను, ఆర్సీ పత్రాలను రెన్యూవల్ చేసుకుంటున్నారు. కానీ రవాణాశాఖ మాత్రం పౌరసేవల్లో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తోంది. వాహనదారులను ఆందోళనకు గురి చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్లోని ఉప్పల్, నాగోల్, మేడ్చల్, అత్తాపూర్, ఇబ్రహీంపట్నం, మెహిదీపట్నం, కొండాపూర్, సికింద్రాబాద్, మలక్పేట్, బండ్లగూడ తదితర అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో గత 2 నెలలుగా స్మార్ట్కార్డుల కొరత తీవ్రంగా ఉంది. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో రోజుకు 250 నుంచి 300 వరకు స్మార్ట్కార్డుల డిమాండ్ ఉంటుంది. ఖైరతాబాద్లోని సెంట్రల్ కార్యాలయంలో మరో వారం రోజులకు సరిపడా కార్డులు మాత్రమే ఉన్నాయి. మేడ్చల్లో ఆర్సీ కార్డుల కొరత తీవ్రంగా ఉంది. ఉప్పల్లో డ్రైవింగ్ లైసెన్సులు లభించడం లేదు. ప్రతి రోజు సుమారు 300 మందికి డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించి స్పీడ్ పోస్టు ద్వారా స్మార్ట్ కార్డులను వినియోగదారులకు పంపించే నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్లో కొరత తీవ్రంగా ఉండడంతో ఇటీవల ఖైరతాబాద్ నుంచి 5 వేల కార్డులను తెప్పించి అందజేశారు. ఇప్పటికే 2 నెలలుగా సుమారు లక్షలకు పైగా కార్డుల పంపిణీ నిలిచిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా స్మార్ట్ కార్డులు పెండింగ్లో ఉన్నట్లు అంచనా. ఒకవేళ ప్రభుత్వం స్పందించి పరిష్కారం కోసం చర్యలు చేపట్టినా ఇప్పుడు ఆర్టీఏ పౌరసేవల కోసం దరఖాస్తు చేసుకొనేవారు వాటిని స్మార్ట్ కార్డుల రూపంలో పొందేందుకు మరో 2నెలలు ఆగాల్సిందే. డ్రైవింగ్ లైసెన్సు అయినా, ఆర్సీ అయినా స్మార్ట్కార్డు రూపంలో ఉంటేనే వాహనదారుడికి గుర్తింపు లభిస్తుంది. ఇందుకోసం రవాణాశాఖ విధించే నిబంధనలన్నింటినీ పాటిస్తారు. డ్రైవింగ్ లైసెన్సు కోసం రూ.1550 ఆన్లైన్లో ముందే చెల్లించవలసి ఉంటుంది. ఇక వాహనాలు కొనుగోలు చేసిన సమయంలోనే జీవితకాల పన్నుతో పాటు, వాటి శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్తో సహా అన్ని ఫీజులను షోరూమ్లో చెల్లిస్తారు. స్మార్ట్కార్డులను వినియోగదారుల ఇంటికి పంపించేందుకు అయ్యే స్పీడ్ పోస్టు చార్జీ రూ.35 లు కూడా ఆర్టీఏ ఖాతాలో ముందుగానే జమ చేయవలసి ఉంటుంది. దీంతో పాటు సేవా రుసుము పేరిట రూ.250 వసూలు చేస్తారు.ఇలా ఫీజుల రూపంలోనే రవాణాశాఖ వినియోగదారుల నుంచి ప్రతి సంవత్సరం రూ.వందల కోట్లు వసూలు చేస్తుంది.

# సూళ్లురుపేట, నాయుడుపేట మున్సిపాలిటీలలో కర్ఫ్యూ.

<u>మధ్యాహ్నం 2 వరకు వ్యాపారాలకు అనుమతి.</u>

<u>2గంటల తర్వాత కర్ఫ్యూ అమలు</u>

<u>నాయుడుపేట ఆర్డిఓ సరోజిని</u>

నెల్లూరు కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సి పాలిటీలలో కర్ఫ్యూ అమలు చేయనున్నట్లు నాయుడుపేట ఆరీఓ సరోజిని తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా కేసులు అధికమవు తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీలలో శుక్రవారం అనగా 06-08-2021 నుంచి ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే దుకాణాలు నిర్వహించుకునేందుకు అనుమతించడం జరుగుతుంద న్నారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత కర్ఫ్యూ అమలులో ఉంటుందని దుకాణ దారులు, ప్రజలు సహకరించి కరోనా కట్టడిలో భాగస్వాములు కావాలన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాఖపట్నం పాడేరు డివిజన్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలలో మొక్కలు నాటాలని పాడేరు శాసన సభ్యురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.గురువారం పాడేరు గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో 72వ వనమహోత్సవం జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రమంతా పచ్చగా ఉండాలిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశామని తెలిపారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సుబ్బరంగా చూసుకొని మొక్కలు బ్రతికేటట్లు చూసుకొనే బాధ్యత ప్రజలదేనని అన్నారు.చెట్ల యొక్క ఆవశ్యకత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా మన మీద ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం మన అందరి బాధ్యత అన్నారు.డిఎఫ్ఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ పాడేరు డివిజన్ లో ఆరు మండలాల్లో ఈ రోజు వనమహోత్సవ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అని ప్రతిజ్ఞ చేసిన అనంతరం పాడేరు ఎపిఆర్ జూనియర్ మరియు స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, డి ఎఫ్ ఓ వినోద్ కుమార్,రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నర్సింగరావు మొక్కలు నాటారు.

## పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

<u>భావితరాల భవిష్యత్తుకు విరివిగా మొక్కలు</u>

<u>నాటి సంరక్షించాలి</u>

<u>- జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్</u>

కడప ఆగస్టు 5 పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని భావితరాల భవిష్యత్తు కోసం విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నూతన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 'జగనన్న పచ్చతోరణం' కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు వీలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది చేపట్టారని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతుగా తమ తమ ఇళ్ల ముందు మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు. కాలుష్య నివారణలో మొక్కలు ఎంతో సహకరిస్తాయని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు, మొక్కల సంరక్షణ కు ప్రజలు తమ వంతు తోడ్పాటు అందించాలని ఎస్.పి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఆపరేషన్స్) ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి బి.వెంకట శివారెడ్డి, ఫ్యాక్షన్ జోన్ డి.ఎస్.పి చెంచుబాబు, 'దిశ' ఇంచార్జ్ డి.ఎస్.పి రవి కుమార్, ఆర్.ఐ లు వి.శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జి, మహబూబ్ వలి, సోమశేఖర్ నాయక్, వీరేష్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఏ.ఆర్., స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట నమోదు తప్పనిసరి...

<u>ఏడిఏ మహమ్మద్ ఖాద్రి</u>

మద్దికేర మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన ప్రతి ఒక్క పంటకు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని పత్తికొండ ఎడిఎ మహ్మద్ ఖాద్రి తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజున మండల పరిధి లోని పెరవలి మరియు బసినేపల్లి రైతు భరోసా కేంద్రాలను సందర్శించి వ్యవసాయ శాఖ అధికారులకు ఈ క్రాపింగ్ పై అవగాహన కల్పించారు అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తున్న పంట నమోదు ప్రక్రియను ఏడిఏ మరియు ఏవో లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క రైతు సాగు చేసిన తమ పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు చేయించుకోవాలని అని తెలియజేశారు.ఈ క్రాప్ బుకింగ్ అనంతరం రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి 1బి జిరాక్స్,మొబైల్ నెంబర్,ఆధార్ కార్డు లను పొలం ఉన్న రైతు తీసుకొని వెళ్లి సాగు చేసిన పంటను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా,రైతు భరోసా,క్రాప్ లోన్ మరియు పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ క్రాప్ చేసుకొని రైతులకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు వర్తించవని ఆయన తెలియజేశారు,కావున రైతులందరూ త్వరితగతిన పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని హేమలత, వ్యవసాయ విస్తరణాధికారి యోగేంద్ర, ఎంపీఈవో లు శ్రీకాంత్,మాధవి,విహెచ్ఎ ఇంద్రజ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై ఇద్దరి మృతదేహాలు

అనంతపురం అనంతపురం జిల్లా గుంతకల్ హనుమాన్ రైల్వే స్టేషన్లో రైల్ కింద పడి వద్ద ఇద్దరు మృతి చెందారు. మృతులు గుంతకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి, ఇమాంపురం గ్రామానికి చెందిన రాజలక్ష్మి గా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి నాయకుని పై ఎస్సై దాడి అమానుషం

ఆదోని ఆగస్టు 5,( విభారె) కౌతాళం మండలం కౌతాళం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త బోయ లింగన్న పై ఎస్సై మన్మద్ విజయ్ చేసిన దాడిని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నీలకంఠ, బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజ గౌడ్ లు తీవ్రంగా ఖండించారు. గురువారం ఆదోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవల నిమిత్తం చేర్పించి లింగన్న ను పరామర్శించారు. అనంతరం డిఎస్పీ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కౌతాళం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అక్కడి అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, న్యాయం కోసం స్టేషన్ ను ఆశ్రయించే బాధితులకు ఎలాంటి న్యాయం చేయకుండా కేవలం అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులనే చేస్తూ, న్యాయం కోసం పోరాడే బీజేపీ నాయకుల పై స్టేషన్ కు పిలిపించి కొడుతున్నారని ఆరోపించారు. కౌతాళం మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతాని, ఎదుగుదలను ఓర్వని అధికార పార్టీ నాయకుల ఏలాంటి ఆధారంలేని ఫిర్యాదుతో తేదీ ఈ నెల 4న ఉదయం లింగన్నను స్టేషన్ కు పిలిపించి విచక్షణారహితంగా ఆ కారణంగా కొట్టి గాయాలపాలు చేశారన్నారు. ఏదైనా సమస్య ఉంటే స్టేషన్ కు పిలిపించి సంబంధిత ఇరు వర్గాలను కూర్చోబెట్టి మాట్లాడాలి వ్యక్తిని కొట్టే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎస్సై పై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ వారు చేశారు. లేనిపక్షంలో జాతీయ బీసీ కమిషన్ ను, జాతీయ మానవ హక్కుల సంఘాన్ని బాధితునీ తరఫున ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ఉపేంద్ర, ఆదోని పట్టణ అధ్యక్షుడు జీందే సాయి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ సింగ్, రాజశేఖర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కుందూనది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

నంద్యాల ఆగస్టు 5,( విభారె) కుందు నది పరివాహక ప్రాంతాలను. నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పరిశీలించారు.గురువారం సాయంకాలం బండి ఆత్మకూరు మండలం చిన్న బోధన గ్రామం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది పరివాహక ప్రాంతాన్ని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. బండి ఆత్మకూరు తహసీల్దార్ హరిత బండి ఆత్మకూరు మండలం ఎంపీడీవో వాసుదేవగుప్తా లతో కలిసి పరిశీలించారు. అనంతరం నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నందు నీటిని విడుదల చేయడం చేత కుందు నది ఉధృతంగా ప్రవహిస్తున్నది కుందు నది పరివాహక ప్రాంతం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో నదిలోకి ఎవరు వెళ్లరాదని నీటి ప్రవాహం ఇంకా ఉధృతం అయితే సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు చేర్చవలసి ఉంటుందన్నారు. వీరి వెంట తహసిల్దార్ కార్యాలయం ఆర్ ఐ. సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోజుకో మలుపు తిరుగుతున్న పాస్టర్ల ఆస్తుల గొడవలు

గుంటూరు, ఆగస్టు 5, ( విభారె) )ఇప్పటివరకూ పాస్టర్ల మధ్య గొడవే అనుకున్నారు. కానీ, ఇప్పుడు పొలిటికల్ లీడర్లు ఎంటర్ అయ్యారు. దీంతో గుంటూరు ఏఈఎల్సీ చర్చి వివాదం పొలిటికల్ టర్న్ తీసుకుని సరికొత్తగా అక్రమాల కథా చిత్రమ్ తెరపైకి వచ్చింది. చర్చి పాస్టర్లకు చెందిన ఇరువర్గాల దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఒక పాస్టర్ జాన్ కృపాకర్‌కు రాజకీయ పరామర్శలు పెరగడంతో పాస్టర్ల గొడవ కాస్త రాజకీయ వివాదంగా మారింది. జాన్ కృపాకర్ ను పరామర్శించిన వైసీపీ నేత గౌతమ్ రెడ్డి? తెలుగుదేశం టార్గెట్ గా సంచలన కామెంట్స్ చేశారు.టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు అండతోనే ఓ వర్గం దాడులకు దిగుతోందని ఆరోపించారు గౌతమ్ రెడ్డి. అంతేకాదు, గుంటూరు చర్చి వివాదంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అటు, బిషప్ పరదేశి కూడా హాట్ కామెంట్స్ చేశారు. వైసీపీ నేత గౌతమ్ రెడ్డి కామెంట్స్ కు కొనసాగింపుగా సంచలన వ్యాఖ్యలు చేశారు. చర్చి ఆస్తులు, నిధులపై కన్నేసిన టీడీపీ నేతలు ఇందులో తలదూర్చారని ఆరోపించారు. కేవలం ఆరోపణలే కాదు.. ఏకంగా చిట్టానే బయటపెట్టారు. రాయపాటి సాంబశివరావు, నక్కా ఆనంద్ బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోపాటు పలువురు టీడీపీ నేతలకు అప్పుడు లీజులు కట్టబెట్టారని పరదేశిబాబు చెప్పుకొచ్చారు.అయితే, ఈ వివాదంలోకి సరికొత్తగా కాంగ్రెస్ సీనియర్ నేత జేడీ శీలం ఎంటరై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా? చర్చి ఆస్తులపై కన్నేస్తుంటారని, ఇప్పుడూ అదే జరుగుతోందని అన్నారు. లీజు పేరుతో చర్చి ఆస్తులను కాజేసేందుకు దిగజారి ప్రవర్తిస్తున్నారని జేడీ అన్నారు. పాస్టర్ల మధ్య రచ్చ కాస్త పొలిటికల్ టర్న్ తీసుకోవడంతో చర్చి లో జరిగిన అక్రమాలు బయటికి వస్తున్నాయి. లీజుల్లో లొసుగులు, నిధుల గోల్ మాల్ పై ఒక్కొక్కరు నోరు విప్పుతున్నారు.బిషప్ పరదేశీబాబు.. టీడీపీ నేతల పేర్లు బయట పెట్టడంతో.. ముందుముందు ఇంకెన్ని పేర్లు బయటికి వస్తాయోనన్నది హాట్ టాపిక్ గా మారింది. మొత్తానికి ఫాదర్ల పంచాయితీ పొలిటికల్ టర్న్ తీసుకోవడంతో లీజు చాటు అక్రమాల కథా చిత్రమ్ తెరపైకి వస్తోంది. మరి, ఈ వివాదంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే మాత్రం.. గుంటూరు జిల్లా రాజకీయాల్లో పెను ప్రకంపనలు ఖాయంగా కనిపిస్తున్నాయి.

## శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

తిరుపతి ఆగస్టు 05తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు.

# సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకున్న రెజ్లర్ రవి దహియా



టోక్యో: ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో ఇండియన్ రెజ్లర్ రవికుమార్ దహియా ( ఝజఊ ఖుష్ట్రఉఋ ) సిల్వర్ మెడల్ సాధించాడు. గురువారం 57 కేజీల విభాగంలో జరిగిన ఫైనల్లో రష్యన్ ఒలింపిక్ కమిటీకి చెందిన రెజ్లర్ జవుర్ ఉగుయెవ్ చేతిలో రవి 4-7 తేడాతో ఓడిపోయాడు. దీంతో ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో సిల్వర్ గెలిచిన రెండో ఇండియన్ రెజ్లర్‌గా అతడు నిలిచాడు. గతంలో 2012 ఒలింపిక్స్‌లో సుశీల్‌కుమార్ రెజ్లింగ్‌లో సిల్వర్ సాధించిన విషయం తెలిసిందే. ఏమాత్రం అంచనాలు లేకుండా తొలిసారి ఒలింపిక్స్ బరిలోకి దిగిన రవి దహియా ఏకంగా ఫైనల్ చేరి ఆశ్చర్య పరిచిన విషయం తెలిసిందే. టోక్యో ఒలింపిక్స్‌లో ఇండియాకు ఇది ఐదో మెడల్ కావడం విశేషం. వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను సిల్వర్ గెలవగా.. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు, బాక్సింగ్‌లో లవ్లీనా బోర్గొహైన్, హాకీలో మెన్స్ టీమ్ బ్రాంజ్ మెడల్స్ గెలిచిన విషయం తెలిసిందే.రష్యన్ ఒలింపిక్ కమిటీకి చెందిన జవుర్ ఉగుయెవ్ 57 కిలోల కేటగిరీలో డిఫెండింగ్ వరల్డ్ చాంపియన్. గతేడాది డిసెంబర్‌లో బెల్‌గ్రేడ్‌లో జరిగిన వరల్డ్‌కప్‌లో గెలిచాడు. తొలిసారి ఒలింపిక్స్ బరిలో దిగాడు. గత 15 టోర్నమెంట్‌లలో అతడు 14 మెడల్స్ గెలిచాడు. అందులో 12 గోల్డ్ మెడల్స్ ఉండటం విశేషం. 2020 వరల్డ్‌కప్‌లో ప్రత్యర్థులపై 45-1 స్కోరుతో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించాడు. రవి దహియా ఇతనితో 2019 వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో ఆడి ఓడిపోయాడు. దహియాపై 6-4తో గెలిచాడు. ఆ టోర్నీలో రవి బ్రాంజ్ మెడల్ గెలిచాడు.

# చరిత్రలో ఈరోజు.. తొలిసారి ఇంట్లో కొచ్చిన కంప్యూటర్ టీఆర్ఎస్-80



ఇప్పుడు మనం వాడుతున్న కంప్యూటర్లకు స్ఫూర్తిగా నిలిచిన టీఆర్ఎస్-80 కంప్యూటర్ (ఈతితీబబి ఊనీఎవ అనీఎజూబీబివతీ) 44 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మన గడపను దాటి ఇంట్లోకొచ్చింది. 12 అంగుళాల మానిటర్‌ను కలిగి ఉండి, 4 కేబీ ర్యామ్‌తో అలరించాయి. అప్పట్లో ఈ కంప్యూటర్ ఖరీదు 599 అమెరికన్ డాలర్లుగా ఉండేది. 1977 లో టాండీ కార్పొరేషన్‌ను ఈ కంప్యూటర్‌ను ఇళ్లలో వాడుకునేందుకు సిద్ధం చేసింది.దీనికన్నా ముందు అమెరికాలో నివసించే డాన్ ఫ్రెంచ్ అనే వ్యక్తి మ్యూజిక్ అంటే చెవి కోసుకునేవాడు. రేడియో షాక్‌లో కనిపించే ఎలక్ట్రానిక్ వస్తువులను ఇష్టపడుతూ.. నిత్యం రేడియో షాక్‌కి వెళ్లి ఏదో ఒకటి కొనేవాడు. 1975 లో అతను ఆల్టెయిర్ 8800 ను కొనుగోలు చేశాడు. అది మైక్రో కంప్యూటర్. డాన్ ఫ్రెంచ్ దీన్ని బాగా ఇష్టపడ్డాడు. సాధారణ ప్రజల కోసం ఇలాంటి ఉత్పత్తిని ఎందుకు డిజైన్ చేయకూడదని ఆలోచించాడు. నిజానికి, ఆ సమయంలో కంప్యూటర్ కేవలం సాంకేతిక రంగంలో ఆసక్తి ఉన్న వ్యక్తులు మాత్రమే వినియోగించేవారు.డాన్ ఫ్రెంచ్ ఈ ఆలోచనను రేడియో షాక్ మాతృ సంస్థ టాండీ కార్పొరేషన్‌తో పంచుకున్నాడు. సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదించి.. ఈ పని నిమిత్తం 24 ఏండ్ల యువ ఇంజనీర్ స్టీవ్ లైనింగర్‌ను నియమించింది. స్టీవ్, డాన్ ఈ కొత్త కంప్యూటర్ రూపకల్పన బాధ్యతను స్వీకరించారు.నెలల తరబడి ఇద్దరూ కష్టపడి తక్కువ ధరలో కంప్యూటర్ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యం చేరుకున్నారు. కొన్నిరోజుల తర్వాత వీరు తయారుచేసిన ప్రోటోటైప్‌కు టాండీ కార్పొరేషన్ ఆమోదించి.. దానికి టీఆర్ఎస్-80 (టాండీ రేడియో షాక్) అని పేరు పెట్టారు. MHz z80 ప్రాసెసర్‌ను వాడినందున పేరులో 80 చేర్చారు. దీనిలో కస్టమర్‌కు భాషా అనువాదకుడితోపాటు 4 కేబీ ర్యామ్, 1.77 ఓఊళి ళి-80 ప్రాసెసర్, 12 అంగుళాల మానిటర్, క్యాసెట్ రికార్డర్, క్యాసెట్ టేప్ ఇచ్చారు. క్యాసెట్‌లో బ్లాక్‌జాక్, బ్యాక్‌గేమ్ అనే రెండు ఆటలు కూడా ఉండేవి.కంపెనీ అంచనాల కంటే ఈ కంప్యూటర్‌కు ఎక్కువ స్పందన వచ్చింది. మొదటి నెలలోనే 5,000 కంప్యూటర్లు అమ్ముడుపోయాయి. ఇది కంపెనీ అంచనా కంటే 10 రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం.

మరికొన్ని ముఖ్య సంఘటనలు..

2012: లండన్ ఒలింపిక్స్‌లో 17 వ బంగారు పతకం సాధించి రికార్డు నెలకొల్పిన అమెరికన్ స్విమ్మర్ మైఖేల్ ఫెల్ప్స్

1958: యుఎస్ఎస్ జలాంతర్గామి యుఎస్ఎస్ నాటిలస్ ఉత్తర ధ్రువాన్ని దాటిన మొదటి జలాంతర్గామిగా నిలిచింది

1948: ఇండియన్ అటామిక్ ఎనర్జీ కమిషన్ స్థాపన

1946: అమెరికాలో మొదటి థీమ్ పార్క్ 'శాంతా క్లాజ్ ల్యాండ్' ప్రారంభం

1914: ఫ్రాన్స్‌పై యుద్ధం ప్రకటించిన జర్మనీ

1492: భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనే లక్ష్యంతో స్పెయిన్ నుండి యాత్రను ప్రారంభించిన క్రిస్టోఫర్ కొలంబస్

# 'పిశాచి 2' ఫస్ట్ లుక్: నగ్నంగా బాత్ టబ్ లో సిగరెట్ తాగుతూ..!




తమిళ దర్శకుడు మిష్కిన్ తెరకెక్కించిన హారర్ థ్రిల్లర్ సినిమా 'పిశాసు'. నాగ - ప్రయాగ మార్టిన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో 'పిశాచి' పేరుతో 2015లో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇక్కడ కూడా మంచి సక్సెస్ అయింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్ గా "పిశాసు 2" చిత్రాన్ని రూపొందిస్తున్నారు మిష్కిన్.'పిశాచి 2' చిత్రంలో ఆండ్రియా జెరెమియా ప్రధాన పాత్ర పోషిస్తోంది. 'విశ్వరూపం' 'తడాఖా' 'తారామణి' 'గృహం' 'మాస్టర్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆండ్రియా.. ఇంతకుముందు మిష్కిన్ తెరకెక్కించిన 'డిటెక్టివ్' మూవీలో నటించింది. తాజాగా "పిశాసు 2" ఫస్ట్ లుక్ పోస్టర్ ని డైరెక్టర్ వెట్రి మారన్ రిలీజ్ చేసి చిత్ర యూనిట్ ని విషెస్ అందించారు.'పిశాసు 2' ఫస్ట్ లుక్ లో బాత్ టబ్ లో పడుకొని ఉన్న ఓ యువతి సిగరెట్ తాగుతూ బయట కాళ్లు వేలాడేసి కనిపిస్తోంది. ఇందులో ఆమె ఫేస్ రివీల్ చేయనప్పటికీ.. టబ్ లో నగ్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరోయిన్ ఆండ్రియా జెరెమియా ఈ చిత్రం కోసం న్యూడ్ గా కనిపించనున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.ఇప్పటికే 'పిశాసు 2' చిత్రం నుంచి విడుదలైన ఆండ్రియా లుక్ విశేష స్పందన తెచ్చుకుంది. బ్లాక్ అండ్ వైట్ ఇమేజ్ లో కనిపించిన ఆండ్రియా లుక్ ని.. ఆమె తాతమ్మ ఫోటో స్ఫూర్తితో డిజైన్ చేసినట్లు వెల్లడించారు. ఇప్పుడు ఫస్ట్ లుక్ లో మాత్రం ఎవరి ముఖాలు చూపించలేదు మిస్కిన్. అయితే 2021 లోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని క్లారిటీ ఇచ్చారు.ఇకపోతే సీక్వెల్ అని చెబుతున్నా కథ పరంగా ఫస్ట్ పార్ట్ కి దీనికి సంబంధం ఉందని అంటున్నారు. 'పిశాసు 2' చిత్రంలో పూర్ణ - సంతోష్ ప్రతాప్ - అజ్మల్ అమీర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలానే 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి మరియు 'సైకో' ఫేమ్ రాజ్ కుమార్ పిచ్చుమణి అతిథి పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది.'పిశాచి 2' పేరుతో ఈ చిత్రాన్ని తెలుగులో కూడా విడుదల చేస్తారని తెలుస్తోంది. ఈ సినిమాకి కార్తీక్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. రాక్ ఫోర్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై టి.మురుగనందం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే 'పిసాసు 2' నుండి ఓ సాంగ్ విడుదల చేయనున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

# దేవి వల్ల రామ్ కెరీర్ లోనే రికార్డ్ ధర

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ పోతినేని రామ్ గురించిన ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో ప్రేక్షకులను ఇట్టే కట్టిపడేయగలడు రామ్. దేవదాస్ సినిమాతో ఆరంగ్రేటం చేసిన ఈ యంగ్ స్టార్ సినిమా సినిమాకు తన క్రేజ్ ను పెంచుకుంటూ స్టార్ డమ్ తో దూసుకు పోతున్నాడు. తొలి సినిమాతోనే



తాను బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న రామ్ ఆ తర్వాత వరుసగా సినిమాలతో కెరీర్ లో దూసుకు పోతున్నాడు. రామ్ హీరోగా చాలా మంది డైరెక్టర్లతో సినిమాలు చేశాడు.నటుడు రామ్ డాన్సులు నటన ఫైట్లు ఇరగదీస్తాడనే విషయం అందరికి తెల్సిందే. పూరి జగన్ తో కలిసి ఇస్మార్ట్ శంకర్ అనే బ్లాక్ బస్టర్ సినిమాలో నటించాడు. ఈ మూవీలో రామ్ సరసన అందల భామలు నభా నటేష్ నిధి అగర్వాల్ నటించారు. గత కొన్ని రోజులుగా హిట్ లేని రామ్ ఇస్మార్ట్ శంకర్ తో ఫామ్ లోకి వచ్చి అందరి అనుమానాలను పటాపంచలు చేశాడు. రామ్ హైదరాబాద్ లనే జన్మించినా తన విద్యాభ్యాసం మొత్తం చెన్నైలో సాగడం విశేషం. తన సొంత బ్యానర్ స్రవంతి ఆర్ట్స్ పతాకం పైనే ఆయన ఎక్కువగా సినిమాల్లో నటించాడు. ఇప్పటి వరకు రామ్ హీరోగా 18 సినిమాలు చేశాడు. వీటిల్లో ఎక్కువ భాగం తన సొంత నిర్మాణ సంస్థలోనే చేయడం గమనార్హం.ప్రస్తుతం ఈ యంగ్ హీరో కోలీవుడ్ అగ్ర దర్శకుల్లో ఒకడైన లింగు సామితో యాక్షన్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. కాగా కరోనా లాక్ డౌన్ తర్వాత ఇటీవలే ఈ చిత్ర షూటింగ్ వేగం పుంజుకుంది. కాగా రామ్ లింగుసామి దర్శకత్వంలో రూపొందుతున్న మాస్ ఎంటర్ టైనర్ గురించి ఒక వార్త ఫిలిం సర్కిళ్లలో షికారు చేస్తోంది. అదేంటంటే ఈ సినిమా ఆడియో హక్కులు అత్యధిక ధరకు అమ్ముడు పోయి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాయట. ఈ మూవీ ఆడియో హక్కులను ప్రముఖ మ్యూజిక్ కంపెనీ ఆదిత్య మ్యూజిక్ దాదాపు అందరూ ఆశ్చర్య పోయే రీతిలో 2.75 కోట్లు వెచ్చించి దక్కించుకున్నట్లు సమాచారం. కాగా ఈ 2.75 కోట్ల రూపాయలు తెలుగు తమిళ ఆడియో హక్కుల కోసం వెచ్చించినట్లు తెలుస్తోంది.రామ్ కెరీర్ లోనే ఇంతలా మ్యూజిక్ రైట్స్ ను దాదాపు 2.75 కోట్లు వెచ్చించి కొనుగోలు చేయడం ఇదే ప్రథమం అని చెబుతున్నారు. తెలుగు మరియు తమిళంలో స్టార్ కంపోజర్ గా గుర్తింపు దక్కించుకున్న దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమా కు సంగీతాన్ని అందిస్తున్నాడు. అందుకే ఈ సినిమాకు ఆ రేంజ్ లో ఆడియో రైట్స్ పలికినట్లుగా సమాచారం అందుతోంది. ఇకపోతే ఈ మూవీలో యంగ్ హీరో రామ్ సరసన ఇటీవలే ఉప్పెన సినిమాతో హిట్ అందుకుని కుర్రకారు గుండెలను కొల్లగొట్టిన బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్ గా చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 'రాక్షసుడు 2' లో ఇద్దరు స్టార్ హీరోలు..?

'రాక్షసన్' అనే తమిళ చిత్రాన్ని "రాక్షసుడు" పేరుతో తెలుగులో రీమేక్ చేసి సూపర్ హిట్ కొట్టారు హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ - డైరెక్టర్ రమేష్ వర్మ. ఇప్పుడు సొంత కథతో 'రాక్షసుడు' చిత్రానికి సీక్వెల్ చేస్తున్నారు 'ఖిలాడి' దర్శకుడు. 'హోల్డ్ యువర్ బ్రీత్' అంటూ "రాక్షసుడు 2" చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా ఇచ్చేశారు. ఓ స్టార్ హీరో ఇందులో నటిస్తారని చెప్పారు కానీ.. అతని పేరు మాత్రం వెల్లడించలేదు. ఫస్ట్ పార్ట్ ని




నిర్మించిన కోనేరు సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.ఇటీవల నిర్మాత కోనేరు మాట్లాడుతూ 'రాక్షసుడు-2' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తామని.. దీని కోసం 100 కోట్ల బడ్జెట్ ను కేటాయించామని.. పూర్తిగా లండన్ లో షూట్ చేస్తామని తెలిపారు. ప్రొడ్యూసర్ కూడా హీరో ఎవరనేది చెప్పలేదు. సరైన సమయంలో హీరో పేరును ప్రకటిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో అందరిలో ఆ స్టార్ హీరో ఎవరనే ఆసక్తి ఎక్కువైంది. అయితే ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తున్న టాక్ ప్రకారం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రూపొందే 'రాక్షసుడు' సీక్వెల్ లో ఒకరు కాదు ఇద్దరు స్టార్ హీరోలు నటించబోతున్నారని తెలుస్తోంది."రాక్షసుడు 2" చిత్రం కోసం కోలీవుడ్ స్టార్ 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ని సంప్రదించారని టాక్. భాషతో సంబంధం లేకుండా క్రేజ్ తెచ్చుకున్న సేతుపతి అయితే.. బాగుంటుందని మేకర్స్ భావించారట. ఇప్పటికే విలక్షణ నటుడి నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిందని అనుకుంటున్నారు. అలానే ఓ బాలీవుడ్ హీరో యాక్టర్ కూడా ఉంటే పాన్ ఇండియా అప్పీల్ వస్తుందని అనుకుంటున్నారట. ఈ నేపథ్యంలో ఓ బాలీవుడ్ స్టార్ హీరోతో చర్చలు జరుపుతున్నాని టాక్ నడుస్తోంది. అంతేకాదు ఇందులో కోనేరు హవీష్ కూడా నటించే అవకాశాలు కూడా లేకపోలేదని అంటున్నారు. మరి త్వరలోనే ఈ చిత్రంలో నటించే హీరోల వివరాలు వెల్లడిస్తారేమో చూడాలి.ఎ స్టూడియోస్ సమర్పణలో హవిష్ ప్రొడక్షన్ బ్యానర్ పై 'రాక్షసుడు 2' చిత్రాన్ని రూపొందించనున్నారు. గిబ్రాన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. వెంకట్ సి దిలీప్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. దేవిశ్రీ ప్రసాద్ తమ్ముడు సాగర్ మరియు శ్రీకాంత్ విస్సా కలిసి ఈ చిత్రానికి డైలాగ్స్ రాస్తున్నారు. ఇకపోతే 'రాక్షసుడు' సినిమా హిందీ రీమేక్ తో రమేష్ వర్మ బాలీవుడ్ లో అడుగు పెడుతున్నారు.

# అల్లు కాంపౌండ్ లో సక్సెస్ ఫుల్ మలయాళ రీమేక్..?

మలయాళంలో విజయవంతమైన కథాబలం ఉన్న చిత్రాలను తెలుగులో రీమేక్ చేయడమనేది ఎప్పటి నుంచో వస్తున్నదే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ - దగ్గుబాటి రానా రీమేక్ చేస్తున్న 'అయ్యప్పనుమ్ కోశీయుమ్'.. సితార ఎంటర్టైన్మెంట్స్ వారు రీమేక్ చేస్తున్న మరో చిత్రం 'కప్పెల'.. చిరంజీవి తలపెట్టిన 'లూసిఫర్' రీమేక్.. రామ్ చరణ్ రైట్స్ తీసుకున్న 'డ్రైవింగ్ లైసెన్స్'.. ఇవన్నీ కూడా మలయాళ సినిమాలే. ఈ




క్రమంలో ఇప్పుడు 'నాయాట్టు' అనే మరో మలయాళ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయనున్నారని టాక్ వినిపిస్తోంది.2021లో విడుదలైన సక్సెస్ ఫుల్ చిత్రాల్లో 'నాయాట్టు' ఒకటి. కుంచాకో బోబన్ - జోజు జార్జ్ మరియు నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ థ్రిల్లర్ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో రిలీజై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మార్టిన్ ప్రకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి షాహి కబీర్ కథ అందించారు. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం వ్యవస్థలను ఎలా ఉపయోగించుకుంటారు.. అధికారం చేతిలో ఉంటే నాయకులు ఎవరినైనా ఎలా వేధింపులకు గురి చేస్తారు.. ఈ క్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ సొంత పోలీసులను ఎలా బలిపశువులను చేస్తుంది.. అనే అంశాలను ఈ చిత్రంలో చూపించారు. ఇప్పుడు ఈ చిత్రాన్ని తెలుగు తమిళం హిందీ భాషల్లో రీమేక్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.'నాయాట్టు' తెలుగు రీమేక్ హక్కులను అల్లు అరవింద్ సారథ్యంలోని గీతా ఆర్ట్స్ నిర్మాణ సంస్థ వారు దక్కించుకున్నట్లు టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ రీమేక్ కోసం కొంతమంది దర్శకులతో చర్చలు జరుపుతున్నారని.. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుందని అంటున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190